జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 339 | హైదరాబాద్, సెప్టెంబరు 29 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# పర్మిషన్ లేని ఆస్పత్రులపై కొరఢా..

## 81 సీజ్, 416 హాస్పిటల్లకు నోటీసులు

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: అనుమతులు లేని ఆసుపత్రుల్కట కొరఢా ఝులిపించేందుకు నాలుగు రోజులుగా వైద్య, ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న ముమ్మరదాడులతో యాజమాన్యాలు బెంబేలెత్తిపోతున్నాయి. ఇప్పటిదాకా నిర్వహించిన దాడుల్లో అనేక ఆసక్తికరమైన అంశాలు వెలుగు చూశాయి. అర్హత , అనుభవం లేని వైద్యులతో శస్త్ర చికిత్సలు జరుపుతుండడంతోపాటు ఆర్ఎంపీ వైద్యులతో ఆసుపత్రులను నిర్వహిస్తున్న కఠోర వాస్తవాలు దాడుల్లో బయటపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రయివేటు ఆసుపత్రులపై వైద్య, ఆరోగ్యశాఖ చేస్తున్న దాడులు, తనిఖీలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. నాలుగు రోజుల్లో 1569 ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగగా 81 ఆసుపత్రులను సీజ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా అనుమతులు లేని, నిబంధనలు పాటించని ప్రయివేటు ఆసుపత్రులు, ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌ల్లో తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అర్హులైన వైద్యులు లేకున్నా, సరైన వైద్య సదుపాయాలు లేని, అనుమతులు లేని, ఉన్నా రెన్యువల్ చేసుకోని ఆసుపత్రులపై కఠిన చర్యలను తీసుకుంటున్నారు.ఆకస్మిక తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రయివేటు ఆసుపత్రుల (మిగతా 2లో..)





## దసరా పండుగకు ఊరెళ్తున్నారా..

## జరభద్రం

హైదరాబాద్ :బతుకమ్మ, దసరా, మిలాద్ ఉన్ నబీ పండుగల దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పండుగలను ప్రశాంతమైన వాతవరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దసరాకు ఊరికి వెళ్తున్న వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని సీపీ తెలిపారు. దీనిపై ప్రజలకు ఇప్పటికే పలు సూచనలు చేశామని చెప్పారు. సైబరాబాద్ పరిధిలో మొత్తం 700 దేవి ప్రతిమలు ప్రతిష్టించారని.. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు.

## నోట్ల రద్దు పిటీషన్లపై అక్టోబర్ 12న వాదనలు విననున్న సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: నోట్ల రద్దు రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై సుప్రీంకోర్టు అక్టోబర్ 16న వాదనలు విననున్నది. జస్టిస్ అబ్దుల్ నజీర్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం పిటిషన్‌లపై విచారణ జరుపనున్నది. ముందుగా తెలిసిన సమాచారం ప్రకారం నిన్న నోట్స్ బ్యాన్ పిటిషన్‌లపై సర్వోన్నత న్యాయస్థానం వాదనలు వినాల్సి ఉంది. కానీ, కొన్ని న్యాయపరమైన కారణాలవల్ల విచారణ తేదీ అక్టోబర్ 12కు మారింది.ప్రధాని నరేంద్రమోదీ 2016 సెప్టెంబర్ 8న పాత రూ.500, 1000 నోట్లను రద్దు చేశారు. రూ.500 నోటుకు బదులుగా కొత్త నోటును తీసుకురాగా, పాత రూ.1000 నోటును పూర్తిగా రద్దుచేశారు. దాని స్థానంలో రూ.2000 నోటును తీసుకొచ్చారు. అయితే ఈ నోట్ల రద్దు కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగదు కోసం నిత్యం బ్యాంకుల ముందు బారులు తీరాల్సి వచ్చింది. ఇంత జరిగినా ఆ నోట్ల బ్యాన్ వల్ల ప్రభుత్వానికి, ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు.అందుకే నోట్ల రద్దుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ప్రభుత్వ తీరుపై ప్రజలు దుమ్మెత్తి పోశారు. ఈ క్రమంలోనే నోట్ల రద్దును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్‌లపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. తదుపరి దర్యాప్తును రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీచేస్తున్నట్లు 2016, డిసెంబర్ 16న ప్రకటించింది. కానీ, ఈ కేసుకు సంబంధించి పూర్తిస్థాయిలో రాజ్యాంగ ధర్మాసనం ఇప్పటికీ ఏర్పాటు కాలేదు.

## బెల్టు షాపులపై ఉన్న శ్రద్ధను యువతపై లేదు




జనగాం జిల్లా : రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేయడం ముఖ్యమంత్రి కేసీఆర్ కే సాధ్యమని దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు విమర్శించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ దాదాపు రెండు నెలలుగా వీఆర్ఏలు సంఘటితమై ఆందోళనలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. వీఆర్ఏల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిశీలిస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చిన మంత్రి కేటీఆర్.. శాసనసభ ముగిసి 10 రోజులు గడుస్తున్నా ఇంకా పరిష్కరించకపోవడం చాలా బాధాకరమన్నారు. బీజేపీ జనగాం జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్ రెడ్డి అధ్యక్షతన జనగామలో మేధావుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రఘునందన్ రావుతో పాటు పలువురు కవులు, రచయితలు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ బాసర ట్రిబుల్ ఐటీ విద్యార్థులు మూడు నెలలుగా నిరసనలు చేస్తుంటే..'మీ పోరాటం గొప్పది మీ పోరాటాన్ని అభినందిస్తున్న' అని మంత్రి కేటీఆర్ అనడం శోచనీయం అని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. గ్రామాల్లో బెల్టు షాపులపై పెట్టిన శ్రద్ధను యువతపై పెట్టడం లేదన్నారు. యువతపై శ్రద్ధ పెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అడుగులేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయ సాధన కోసం బీజేపీ కార్యకర్తలందరూ పని చేయాలని పిలుపునిచ్చారు.

## రెండోరోజు ముగిసిన మంచిరెడ్డి ఈడీ విచారణ




హైదరాబాద్ :టీఆర్ఎస్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఈడీ విచారణ రెండో రోజు ముగిసింది. ఎమ్మెల్యే కిషన్ రెడ్డిపై ఫెమా ఉల్లంఘనలకు పాల్పడ్డారన్ని ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా విదేశాలలో లావాదేవీలు జరిపాడన్న అంశంపై ఈడీ విచారిస్తోంది. పదిగంటల పాటు ఆయన్ని విచారించిన అధికారులు ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. విదేశీ టూర్?లో జరిపిన ట్రాన్సక్షన్స్ పై ఈడీ అధికారులకు కిషన్ రెడ్డి డాక్యుమెంట్స్ సమర్పించారు. విదేశీ టూర్లపై ఈడీకి స్టేట్?మెంట్ కూడా ఇచ్చారు.ఫారిన్ ఎక్స్?ఛేంజ్ మేనేజ్?మెంట్ యాక్ట్ కింద 2015లో రిజిస్టరైన కేసుల్లో వివరాలను ఈడీ రాబడుతోంది. ఇందులో భాగంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డిని విచారిస్తోంది. 2014 ఆగస్టులో మంచిరెడ్డి కిషన్ రెడ్డి విదేశాలకు వెళ్లారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో పర్యటించారు. విదేశాలకు వెళ్లే ముందు ఫారెక్స్ కార్డ్ కూడా తీసుకెళ్లినట్లు తెలిసింది.

## పీఎఫ్ఐతో పాటు ఆర్ఎస్ఎస్‌ను బ్యాన్ చేయాలి



న్యూఢిల్లీ: ఆర్ఎస్ఎస్‌పై ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పీఎఫ్ఐతో పాటు ఆర్ఎస్ఎస్‌పై బ్యాన్ విధించాలని అన్నారు. పీఎఫ్ఐపై కేంద్రం విధించిన నిషేధంపై స్పందించిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్జేడీ అధ్యక్ష పదవికి మరోసారి నామినేషన్ వేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

# పీఎఫ్ఐపై ఐదేండ్లపాటు నిషేధం

## పీఎఫ్ఐతో పాటు వాటి అనుబంధ సంస్థలపై కూడా నిషేధం విధించిన కేంద్రం



న్యూఢిల్లీ: పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాపై కేంద్ర ప్రభుత్వం కొరడా ఝులిపించింది. ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చుతున్నదని ఆరోపణలు ఎదుర్కొంటున్న పీఎఫ్ఐపై ఐదేండ్లపాటు నిషేధం విధించింది. పీఎఫ్ఐతోపాటు దాని అనుబంధ సంస్థలను కూడా బ్యాన్ చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నది. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర హెూంశాఖ ఉత్తర్వులు జారీచేసింది.దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలకు సహకరిస్తుందన్న ఆరోపణల ఎదుర్కొంటున్న పీఎఫ్ఐపై ఎన్ఐఏ, ఈడీ వరుగా దాడులు నిర్వహించాయి. ఈనెల 22, 27 తేదీల్లో ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుల్లో పీఎఫ్ఐ కార్యాలయాలు, సభ్యుల ఇండ్లలో సోదాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా 3 వందల మందికిపైగా పీఎఫ్ఐ సభ్యులను అదుపులోకి తీసుకున్నాయి. అదేవిధంగా పీఎఫ్ఐకి వ్యతిరేకంగా లభించిన కీలక పత్రాలను ఎన్ఐఏ స్వాధీనం చేసుకున్నది. ఓ వర్గానికి చెందిన ప్రముఖ నాయకులను హత్యచేసేందుకు, రాష్ట్రాల్లో అలజడులు సృష్టించేందుకు కుట్రపన్నారని అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో పీఎఫ్ఐపై నిషేధం విధించాలని పలు రాష్ట్రాల నుంచి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందాయి. దీంతో పీఎఫ్ఐతోపాటు దాని అనుబంధ సంస్థలైన రిహాబ్ ఇండి ఫౌండేషన్, క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా ఇమామ్స్ కౌన్సిల్, నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్, నేషనల్ ఉమెన్స్ ఫ్రంట్, జూనియర్ ఫ్రంట్, ఎంపవర్ ఇండియా ఫౌండేషన్, రిహాబ్ ఫౌండేషన్ కేరళపై ఐదేండ్ల పాటు నిషేధం విధించింది.

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట




హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ ట్రాన్స్ కో బిల్లుల చెల్లింపులపై, తెలంగాణ ప్రభుత్వానికి హై కోర్టులో ఊరట లభించింది. ఏపీకి బిల్లుల చెల్లింపులపై హైకోర్టు స్టే విధించింది. ఏపీకి తెలంగాణ ప్రభుత్వం 6వేల 995కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాలంటూ గతంలో తెలంగాణకు కేంద్రం ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టులో తెలంగాణ సర్కార్ తరపున అడిషనల్ ఏజీ రాంచందర్‌రావు వాదించారు.



మాస్టర్ కీ TV
అసెంబ్లీ నియోజకవర్గాల
తెలంగాణ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | N.KOTESHWARA RAO | 9440053858 | MALKAJGIRI ASSEMBLY CONSTITUENCY |
| 2 | G.KENNY BOB | 9490804553 | GOSHAMAHAL ASSEMBLY CONSTITUENCY |
| 3 | B PRABHAKAR | 9347970131 | CHEVELLA ASSEMBLY CONSTITUENCY |
| 4 | AREPALLY RAJENDER | 9440918371 | MANUKONDA ASSEMBLY CONSTITUENCY |
| 5 | N.SATYANARAYANA | 9440956600 | MEDCHAL ASSEMBLY CONSTITUENCY |
| 6 | M.PADMA SARMA | 9440000229 | UPPAL ASSEMBLY CONSTITUENCY |
| 7 | PROF.R.SHYAM SUNDER | 9949979835 | NALAGONDA ASSEMBLY CONSTITUENCY |
| 8 | G.RAMESH | 8332974330 | KOTHAGUDAM ASSEMBLY CONSTITUENCY |
| 9 | KUSUMA BHOGARAJU | 9347350692 | SERLINGAMPALLI ASSEMBLY CONSTITUENCY |
| 10 | G.KENNY BOB | 9490804553 | KARAWAAN ASSEMBLY CONSTITUENCY |

## పర్మిషన్ లేని ఆస్పత్రులపై కొరఢా..

యాజమాన్యాలను ఆయా జిల్లాల వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు. చట్టవిరుద్ధంగా అబార్షన్లు, శస్త్ర చికిత్సలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్ఎంపీ వైద్యులను వైద్య, ఆరోగ్యశాఖ హెచ్చరించింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజుల్లో 1569 ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగించగా 81 ప్రయివేటు ఆసుపత్రులను సీజ్ చేశారు. ఈ 81 ఆసుపత్రులు నిబందనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని, సరైన అనుమతులు కూడా లేవని వైద్య ఆరోగ్యశాఖ స్పష్టం చేస్తోంది. అదే సమయంలో సదుపాయాలు సరిగ్గా నిర్వహించని, సరిదిద్దుకునే లోపాలు ఉన్న 416 ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. నిబంధనలను ఉల్లంఘించిన దాదాపు 68 ఆసుపత్రులకు జరిమానా విధించారు. కాగా%ొా% సీజ్ చేసిన ఆసుపత్రుల్లో సంగారెడ్డి జిల్లాలో 16, భద్రాద్రి కొత్తగూడెం, నాగర్‌కర్నూలు జిల్లాల్లో 14 చొప్పున, రం గారెడ్డి జిల్లాలో 10 ఆసుపత్రులు ఉన్నాయి. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలోని 204, కరీంనగర్‌లోని 210, హైదరాబాద్‌లోని 130 ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు జరిగాయి.

## రెండోరోజు ముగిసిన మంచిరెడ్డి ఈడీ విచారణ

డబ్బులు అవసరం కావడంతో అమెరికాలోని తన బంధువుల నుంచి డబ్బులు తీసుకున్నట్లు సమాచారం. విదేశాల నుంచి జరిగిన ట్రాన్స్?ఫర్స్ ఇండియాలోని మంచిరెడ్డికి చెందిన అకౌంట్స్?తో లింక్ అయ్యాయి. వీటికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలను ఈడీ అధికారులు గుర్తించారు.

## చిర్యాల్ నాట్కం చెరువులో ముగ్గురు విద్యార్థులు మృతి



మేడ్చల్ జిల్లా : కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చిర్యాల్ గ్రామంలో విషాదం నెలకొంది. సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు చిర్యాల్ నాట్కం చెరువులో మునిగి చనిపోయారు. ఇవాళ హరహరన్, ఉబేద్ అనే ఇద్దరు విద్యార్థుల బర్త్ డే సందర్భంగా.. తొమ్మిది మంది విద్యార్థులు చిర్యాల్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి వెళ్లారు. తిరిగి వెళ్లే సమయంలో సరదాగా ఈత కొట్టేందుకు చిర్యాల నాట్కం చెరువుకు వెళ్లారు. ఈత కొడుతుండగా ముగ్గురు విద్యార్థులు నాట్కం చెరువులో గల్లంతయ్యారు. మిగతా విద్యార్థులు చూస్తుండగానే ముగ్గురూ నీటిలో మునిగిపోయారు. తొమ్మిది మంది విద్యార్థులు తీగల కృష్ణారెడ్డి కళాశాలకు చెందిన వారు. వీరంతా డిప్లోమా థర్డ్ ఇయర్ చదువుతున్నారు. విషయం తెలియగానే కీసర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాలాజీ అనే విద్యార్థి డెడ్ బాడీని చెరువు నుంచి బయటకు వెలికితీశారు. మిగతా ఇద్దరు విద్యార్థుల మృతదేహాల కోసం స్థానికుల సహాయంతో అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. చనిపోయిన వారిలో హరిహరన్, ఉబేద్, బాలాజీ ఉన్నారు. మిగతా ఆరుగురు విద్యార్థులను కీసర పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. కుమారుల మృతితో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.

## డార్ట్ మిషన్ సక్సెస్

న్యూయార్క్, సెప్టెంబర్ 28,:అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా మరో అద్భుతమైన విజయం సాధించింది. భూమిని ఢీకొట్టే గ్రహశకలాలను గంటకు 22,600 కిలోమీటర్ల వేగంతో ఆస్టరాయిడ్‌ను ఢీకొట్టింది. ఏజెన్సీ ఈ ఎత్తుగడలో సూపర్ విలన్ డిడిమోస్ గ్రహశకలం భూమి వైపు కదులడాన్ని ఆపడంలో నాసా విజయం సాధించిందనే చెప్పాలి. నాసా అంతరిక్ష నౌకను గ్రహశకలం ఢీకొన్నప్పుడు, దాని వేగం నాసా సెకనుకు 6.6 కి.మీ. ఈ సంఘటన పకు చెందిన డార్ట్ మిషన్‌లో భాగం. డార్ట్ మిషన్ పూర్తి పేరు డబుల్ ఆస్టరాయిడ్ రీడైరెక్షన్ టెస్టతేడాది నవంబర్‌లో డార్ట్ మిషన్‌ను ప్రారంభించారు. అంతరిక్షం నుంచి భూమి వైపు వస్తున్న ఆస్టరాయిడ్‌ను ఆపడమే ఈ మిషన్ లక్ష్యం. ఈ విధంగా గ్రహశకలం ఆపడానికి నాసా తన అంతరిక్ష నౌకను మిషన్‌లో భాగంగా చేసింది. ఇది గంటకు 24 వేల కిలోమీటర్ల వేగంతో ఆస్టరాయిడ్ వైపు వెళ్లి ఢీకొంటుంది. ఈ మొత్తం ప్రక్రియను నాసా ప్లానెటరీ డిఫెన్స్‌గా అభివర్ణించింది. మంగళవారం జరిగిన ఈ సంఘటన ఈ డార్ట్ మిషన్‌లో భాగమే. భూమిపై ముప్పులను ఆపగల అటువంటి సాంకేతికతను అభివృద్ధి చేయడం మా ప్రయత్నమని నాసా ప్లానెటరీ డిఫెన్స్ ఆఫీసర్ లిండ్లీ జాన్సన్ అన్నారు. ఏ గ్రహశకలం భూమికి హాని కలిగించదు.. అది తన వంతు ప్రయత్నం చేస్తోంది. ఇది కాకుండా మేము మా సామర్థ్యాలను ఎక్కువగా ఉపయోగిస్తున్నాము. భూమికి ఎలాంటి హాని కలుగకుండా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. నాసా వివరాల ప్రకారం.. అంతరిక్షంలో తిరుగుతున్న గ్రహశకలం 160 మీటర్ల వెడల్పుతో ఉంది. లక్షల సంవత్సరాల క్రితం ఒక భారీ గ్రహశకలం భూమిని ఢీకొట్టిందని చెబుతున్నారు. దీని కారణంగా డైనోసార్‌లు అంతమయ్యాయి. ప్రస్తుతం 26 వేల గ్రహశకలాలు ఉన్నాయని, అవి తిరుగుతున్నప్పుడు భూమికి దగ్గరగా వస్తాయి. ఇప్పుడు అంతరిక్షంలో ఉన్న గ్రహశకలాలు మళ్లీ భూమిని ఢీకొట్టకూడదని నాసా భావిస్తున్నందున ఈ ప్రయత్నం చేస్తోంది. హిందూ మహాసముద్రం మీదుగా గ్రహశకలం సుమారు 7 మిలియన్ మైళ్లు (96 లక్షల కిలోమీటర్లు) దూరంలో ఈ ఘటన జరిగినట్టు ఏపీఎల్ తెలిపింది. ఇక్కడ డార్ట్ వ్యోమనౌక గంటకు 22,500 కిలోమీటర్ల వేగంతో వస్తున్న ఉల్కను ఢీకొట్టింది. శాస్త్రవేత్తలు ఈ తాకిడి నుండి అక్కడ ఒక బిలం ఏర్పడటంతో సహా అనేక మార్పులను అంచనా వేశారు. కానీ డార్ట్ రేడియో సిగ్నల్ అకస్మాత్తుగా ఆగిపోయినందున దాని గురించి సమాచారం కనుగొనబడలేదు. ఢీకొన్న తర్వాత గ్రహశకలం ఏ దిశలో వెళ్లింది లేదా దాని పరిస్థితి ఎలా ఉంది.. లాంటి విషయాలు రాబోయే కొద్ది రోజులు సమాచారం అందుతుందని నాసా తెలిపింది. అయితే గ్రహశకల ప్రమాదాల నుంచి భూమిని రక్షించేందుకు ఉద్దేశించిన ప్రపంచంలోనే మొట్టమొదటి మిషన్ ఇది.

# రాజస్థాన్ చేజారిపోతుందా...?



ఓవైపు చాన్నాళ్ళ తర్వాత జాతీయ అధ్యక్ష బాధ్యతల కోసం ఎన్నికలు జరుగుతున్న తరుణంలో రాజస్థాన్ లో ఏర్పడిన సంక్షోభం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా కు తలనొప్పిగా మారింది. ఓరకంగా చెప్పాలంటే గతంలో జరిగినటువంటి తప్పిదాన్నే పునరావృతం చేయడం వల్ల ఈసారి కొత్త సంక్షోభం తలెత్తిందని చెప్పక తప్పదు. వద్దు మొర్రో అంటుంటే నువ్వే బరిలో వుండాలంటూ అశోక్ గెహ్లాట్ ని అధ్యక్ష ఎన్నికల బరిలోకి దింపిన సోనియా ఇపుడు తాను తప్పు చేశానేమో అన్న మీమాంసలో పడి వుంటారు. సోనియాకు చెప్పలేక కనీసం రాహుల్ గాంధీ నైనా ప్రసన్న చేసుకుందామని కేరళ వెళితే ఆయన గెహ్లాట్ నెత్తిన మరో పిడుగు వేశారు. అధ్యక్ష ఎన్నికల బరిలో వుండాలని ఖరాఖండిగా చెప్పిన రాహుల్.. రాజస్థాన్ సీఎంగా సచిన్ పైలట్ కు ఛాన్స్ ఇవ్వాలని కూడా ఒత్తిడి చేశారు. కొచ్చిలో రాహుల్‌ని కలిసిన తర్వాత గెహ్లాట్ చేసిన వ్యాఖ్యలు అక్షరాలా జైపూర్ వేదికగా సత్యమయ్యాయి. కాంగ్రెస్ శాసనసభా పక్షం భేటీలో ఏం జరుగుతుందో చూడండి అంటూ కొచ్చిలో గెహ్లాట్ కామెంటారు. దాని పరమార్థం ఏంటో సెప్టెంబర్ 25 జైపూర్ జరిగిన పరిణామాల చాటి చెప్పాయి. 108 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలుండగా వారిలో ఏకంగా 92 మంది సచిన్ పైలట్‌కు వ్యతిరేకంగా గళమెత్తేలా వ్యూహం వన్నారు.. అక్షరాలా దాన్ని అమలయ్యేలా చూసుకున్నారు అశోక్ గెహ్లాట్. పైకి తన ప్రమేయం లేదంటున్నా రాజస్థాన్ కాంగ్రెస్ సంక్షోభం వెనుక అశోక్ గెహ్లాట్ వ్యూహముందన్నది ఏ మాత్రం రాజకీయ పరిజ్ఞానం వున్న వారికైనా బోధపడుతుంది. స్పీకర్‌ని కలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బుజ్జగించేందుకు ఢిల్లీ నుంచి వెళ్ళిన అజయ్ మాకెన్ లాంటి వారు ఏమీ చేయలేక తిరుగు ప్రయాణం అయ్యారు. అయితే, జరిగిన పరిణామాల నేపథ్యంలో సోనియాకు గెహ్లాట్ మీద ఆగ్రహం పుట్టిందని కొన్ని పత్రికలు రాశాయి. ఆమె సీరియస్ అవడమే కాక.. అధ్యక్ష బరి నుంచి గెహ్లాట్‌ను తప్పించి.. మరొక వీర విధేయుడిని ఎంపిక చేయాలని కూడా సోనియా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రేసులో ఇపుడు కర్నాటకకు చెందిన మల్లికార్జున ఖర్గే పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అధ్యక్ష బరి నుంచి గెహ్లాట్‌ను తప్పించాలన్న నిర్ణయం సోనియా ఆయన మీద ఆగ్రహంతో తీసుకున్నా అది ఆయన నెత్తిన పాలు పోసినట్లే. ఎందుకంటే ఆయనకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష స్థానం కంటే రాజస్థాన్ సీఎంగా కొనసాగడమే కావాలి. అందుకు ఆయన తగిన వ్యూహాన్ని ఎంచుకున్నారు దాదాపు సక్సెస్సయ్యారు కూడా. 2023లో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. తన అధ్వర్యం లోనే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు ఎదుర్కోవాలని గెహ్లాట్ భావిస్తున్నారు. అందుకు అనుగుణంగానే తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయని అనుకోవాల్సి వుంది. అయితే ఇక్కడ ఇదంతా ఎందుకు జరిగింది అన్న చర్చ కూడా ముఖ్యమే. ఆర్నెల్ల క్రితం జరిగిన పంజాబ్ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం నుంచి కాంగ్రెస్ అధిష్టానం గుణపాఠం నేర్చుకోలేదు అనడానికి తాజా చర్యలే నిదర్శనం. పంజాబ్ అసెంబ్లీ కి మరో ఆర్నెల్లలో ఎన్నికలు జరుగుతాయని అనుకుంటున్న తరుణంలో అక్కడ ముఖ్యమంత్రిని మార్చింది కాంగ్రెస్ అధిష్టానం. కెప్టెన్ అమరీందర్ సింగ్ ను తప్పించింది. దళితుల ఓట్లు రాలతాయని భావించి చరణ్‌జీత్ సింగ్ చన్నీ కి సీఎం బాధ్యతలు కట్టబెట్టారు. అంతకు ముందు అమరీందర్ సింగ్ వద్దు మొర్రో అంటున్నా వినకుండా పంజాబ్ పీసీసీ బాధ్యతలను బీజేపీ నుంచి వచ్చిన నవ్‌జోత్ సింగ్ సిద్దూ కు అప్పగించారు. సిద్దూ నియామకంతోనే కినుక వహించిన అమరీందర్ సింగ్‌ను సరిగ్గా ఎన్నికల ముందు సీఎం సీటు నుంచి కూడా తప్పించారు. ఈ ప్రయోగం వికటించడంతో పంజాబ్‌లో కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. అంతకు ముందు మధ్యప్రదేశ్ లోను జ్యోతిరాదిత్య సింధియాను కాదని సీనియర్ పేరిట కమల్‌నాథ్‌కు సీఎం సీటిచ్చారు. కొన్నాళ్ళు ఓపికగా వున్న జ్యోతిరాదిత్య చివరికి బీజేపీ ఆకర్షకు పడిపోయారు. 28 మంది ఎమ్మెల్యేలను తీసుకుని ఆయన కాషాయ జెండా నీడలో చేరారు. తన వర్గం ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి.. తిరిగి బీజేపీ తరపున గెలిపించుకున్నారు. కేంద్ర మంత్రి పదవిని కొట్టేశారు. ఇలాంటి ఉదంతాలను చూసిన తర్వాత కూడా కాంగ్రెస్ అధిష్టానం సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం ఆశ్చర్యంగా వుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. నిజానికి నాలుగేళ్ళ క్రితం జరిగిన రాజస్థాన్ ఎన్నికల తర్వాత తననే సీఎం చేస్తారని సచిన్ పైలట్ భావించారు. ఆయనకు రాహుల్ గాంధీ అండదండలుండడంతో పైలెటే సీఎం అన్న వార్తలు పెద్దఎత్తున వచ్చాయి. కానీ సోనియా తనదైన శైలిలో సీనియారిటీ పేరిట అశోక్ గెహ్లాట్‌కు అవకాశమిచ్చింది. సీఎం సీటు చేజారడంతో కినుక వహించిన సచిన్ పైలట్ డిప్యూటీ సీఎం పదవితో సంతృప్తి పడాల్సి వచ్చింది. అయితే ఆ సీటులోను సచిన్‌ను సరిగ్గా నెగలనీయకుండా చక్రం తిప్పారు గెహ్లాట్. ఏడాదిన్నర క్రితం తన వర్గానికి చెందిన ఎమ్మెల్యేలతో బీజేపీ లో చేరిపోయేందుకు సచిన్ ప్రయత్నించారు. కానీ రాహుల్ బుజ్జగింపుతో ఆగిపోయారు. తాజా పరిణామాల నేపథ్యంలో తనకు సీఎం సీటు కన్‌ఫర్మ్ అని సచిన్ పైలట్ భావించారు. కానీ గెహ్లాట్ రాజకీయ వ్యూహం ముందు పైలట్ తేలిపోయాడు. కీలకమైన సందర్భాలలో తీసుకున్న రాంగ్ డెసిషన్స్ పార్టీకి చేదు అనుభవాలుగా పరిణమిస్తున్నాయని తెలిసినా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మారడం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకు అసోం విషయంలో సోనియా తీసుకున్న నిర్ణయాన్ని ఉటంకిస్తున్నారు. అసోం కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్‌గా వున్న హేమంత బిశ్వ శర్మ ను కాదని సీనియర్ అంటూ తరుణ్ గొగోయ్‌కు బాధ్యతలిచ్చారు. దాంతో హేమంత బీజేపీలో చేరిపోయారు. ఇపుడు సీఎం అయ్యారు. సీఎం అవడమే కాకుండా ఈశాన్య రాష్ట్రాలలో బీజేపీ విస్తరించడంలో కీలక భూమిక పోషించారు. రాజస్థాన్‌లోను 2018 ఎన్నికల్లో విజయపథాన నడిపిన పీసీసీ అధ్యక్షుడు సచిన్ పైలట్‌ని కాదని పరిపాలనా అనుభవం పేరిట అంతకు ముందు అయిదేళ్ళుగా ఇంటికే పరిమితమైన గెహ్లాట్ సీఎం సీటునిచ్చారు సోనియా గాంధీ. పీసీసీ అధ్యక్షుడిగా వున్న సచిన్ పైలట్‌నే సీఎం చేయాలని రాహుల్ గాంధీ యత్నించినా సోనియా మాటే నెగ్గుబాటైంది. తన రాజకీయ అనుభవాన్ని గెహ్లాట్ పరిపాలనలో ఏ మేరకు చూపించారో పక్కన పెడితే తనకు ఎప్పటికైనా ప్రత్యర్థిగా మారతారన్న భయంతో సచిన్ పైలట్‌ను మాత్రం ఐడియల్‌గా వుండిపోయేలా చేయడంలో మాత్రం సక్సెస్సయ్యారు. ఇపుడు తనకు సీఎం సీటు దక్కకపోతే సచిన్ పైలట్ అయితే బీజేపీ వైపు చూడడమో లేక వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సైలెంట్‌గా వుండిపోవడమో చేయవచ్చు. ఇందులో ఏది జరిగినా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. మరోవైపు చత్తీస్‌గఢ్ లోను అసమ్మతి రగులుకునే సంకేతాలు కనిపిస్తున్నాయి. 2018 ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత పీసీసీ అధ్యక్షునిగా వున్న భూపేష్ భఘేల్ ని సీఎం చేశారు. అయితే రాష్ట్రంలో బలమైన నేతగా ఎదిగిన టీఎస్ సింగ్ దేవ్ అప్పట్లో సీఎం సీటు కోసం యధాశక్తి ప్రయత్నం చేశారు. అయితే వీరిద్దరి మధ్య అధిష్టానం సయోధ్య కుదిర్చింది. చెరో రెండున్నరేళ్ళు సీఎంగా వుండేలా 2018లో ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం నాలుగేళ్ళు పూర్తి అవుతున్నా భఘేల్ తాను తప్పుకుని సింగ్‌దేవ్‌కు బాధ్యతలు అప్పగించలేదు. దాంతో సింగ్‌దేవ్ అసంతృప్తితో రగిలిపోతున్నట్లు కథనాలు వస్తున్నాయి. సో.. రాజస్థాన్ సంక్షోభం తెరపడిన తర్వాతైనా.. లేక తెరపడక ముందైనా చత్తీస్‌గఢ్‌లో చిచ్చు రేగడం ఖాయమని తెలుస్తోంది. ఏతావాతా చెప్పొచ్చేదేంటంటే.. గతంలో బెడిసి కొట్టిన నిర్ణయాలతోనైనా కాంగ్రెస్ అధిష్టానం గుణపాఠం నేర్చుకోలేదనే చెప్పాలి. మొత్తమ్మీద కాంగ్రెస్ పార్టీ వీక్ అవడానికి ఇలాంటి ఎన్నో స్వయంకృతాలే కారణమని భావించాలి.

## భారీ ప్రాజెక్టులకు మోడీ ప్రారంభోత్సవాలు



గాంధీనగర్, సెప్టెంబర్ 28, :ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ పర్యటన ఫిక్స్ అయ్యింది. ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 29-30 తేదీల్లో రెండు రోజులపాటు గుజరాత్‌లో పర్యటించనున్నారు. సూరత్, భావ్‌నగర్‌లలో ప్రధాని మోదీ రోడ్ షో కూడా ఉంటుంది. సూరత్, భావ్‌నగర్, అహ్మదాబాద్, అంబాజీలలో జరిగే వివిధ కార్యక్రమాలకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టనున్నారు. ఈ రెండు రోజుల పర్యటనల్లో సుమారు రూ. 29,000 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన ప్రారంభించనున్నారు. ఇందులో ప్రపంచ స్థాయి ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. రెండు రోజుల్లో ముందుగా అహ్మదాబాద్ మెట్రో ప్రాజెక్ట్ మొదటి దశను ప్రారంభిస్తారు ప్రధాని నరేంద్ర మోడీ. అనంతరం గాంధీనగర్-ముంబై సెంట్రల్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ఫ్లాగ్ ఆఫ్ చేస్తారు. దీని తర్వాత ప్రధాని మోదీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్, అహ్మదాబాద్ మెట్రోలో కూడా ప్రయాణించనున్నారు. ఈ కార్యక్రమం ప్రకారం.. భావ్‌నగర్‌లో ప్రపంచంలోనే మొట్టమొదటి టెర్మినల్‌కు కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారు. గురువారం ప్రధాని మోదీ శంకుస్థాపన చేసి, సూరత్‌లో రూ. 3,400 కోట్లు. అనంతరం ఆయన భావ్‌నగర్‌కు వెళ్లి శంకుస్థాపన చేసి రూ.కోటి విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. 5,200 కోట్లు. ఆయన నరేంద్ర మోదీ స్టేడియంలో 36వ జాతీయ క్రీడలను ప్రారంభిస్తారు. అహ్మదాబాద్‌లోని మైదానంలో జరిగే నవరాత్రి ఉత్సవాలకు హాజరుకానున్నారుగుజరాత్‌లో తొలిసారిగా జాతీయ క్రీడలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో ఏడేళ్ల తర్వాత జాతీయ క్రీడలు జరుగనున్నాయి. 36వ జాతీయ క్రీడలను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో సెప్టెంబర్ 29 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్న ఈ జాతీయ క్రీడల్లో .. 29న నరేంద్ర మోదీ స్టేడియంలో ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ గేమ్స్‌లో 7000 మంది ఆటగాళ్లతో సహా 13 వేలకు పైగా అనుబంధ అధికారులు పాల్గొంటారు. ఇందులో అహ్మదాబాద్‌లోని 6 ప్రదేశాల్లో 16 గేమ్‌లు జరగనున్నాయి. ఇందులో 7100 మంది క్రీడాకారులు పాల్గొంటారు. కాగా ముగింపు వేడుక అక్టోబరు 12న సూరత్‌లో జరగనుంది. సూరత్‌లో కూడా రెండు చోట్ల 4 గేమ్‌లు జరగనున్నాయి. అదే సమయంలో డ్రీమ్ సిటీ మొదటి దశను కూడా ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. అంబాజీలో రూ. 7,200 కోట్లు. అంబాజీ ఆలయంలో ఆయన పూజలు నిర్వహించనున్నారు. అదే సమయంలో కొత్త బ్రాడ్ గేజ్ లైన్‌కు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. దీని ద్వారా అంబాజీకి యాత్రికులు సులభంగా ప్రయాణించవచ్చు. ప్రధానమంత్రి అంబాజీ ఆలయాన్ని కూడా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం అహ్మదాబాద్‌లో జరిగే నవరాత్రి ఉత్సవాల్లో కూడా ప్రధాని మోదీ పాల్గొననున్నారు. అదే రోజు అహ్మదాబాద్‌లోని అహ్మదాబాద్ ఎడ్యుకేషన్ సొసైటీలో జరిగే బహిరంగ కార్యక్రమంలో ప్రధాని మోదీ అహ్మదాబాద్ మెట్రో ప్రాజెక్ట్ ఫేజ్-1ను ప్రారంభిస్తారు. కోటి రూపాయలకు పైగా విలువైన వివిధ ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేయనున్నారు

## యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 28, :రంగారెడ్డి జిల్లా, మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ సెల్లార్ నిర్మాణాలు, బహుళ అంతస్థుల భవన నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. బహుళ అంతస్థుల కట్టడాలు రాజకీయ అండదండలతో కొందరు అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తుంటే.. మరి కొందరు టౌన్ ప్లానింగ్ అధికారుల అండతో దర్జాగా నిబంధనలు అతిక్రమించి చేపడుతున్న నిర్మాణాలకు అంతే లేకుండా పోయింది. గతంతో పోలిస్తే మీర్ పేట పట్టణ విస్తీర్ణం రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో బహుళ అంతస్థుల భవనాల కట్టడాలు కూడా అంతే స్థాయిలో పెరిగిపోతున్నాయి. జీ ప్లస్ ఆపై కట్టడాలకు అనుమతులు లేకుండానే పెద్ద ఎత్తున నిర్మాణాలు సాగుతున్నాయి. పేద మధ్యతరగతి ప్రజలు చిన్నపాటి నిర్మాణాలు చేపడితే నానా హడావుడి చేసి నోటీసులు అందించి, వాటిని కూల్చే వరకు నిద్రపోని మున్సిపల్ అధికార యంత్రాంగం.. ఆర్థికంగా పలుకుబడి ఉండి, రాజకీయ నాయకుల అండదండలు ఉన్న బడాబాబులు నిర్మిస్తున్న బహుళ అంతస్థుల అక్రమ కట్టడాల విషయంలో మాత్రం మిన్నకుండిపోవడం పట్ల అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఇటీవల కాలంలో మీర్ పేట ప్రాంతంలో సెల్లార్ల కట్టడాలు పేట్రేగిపోతున్నాయి. నిబంధనల ప్రకారం సెల్లార్లు నిర్మించాలంటే మైనింగ్, రెవెన్యూ, ఏహెచ్ గ్రౌండ్ వాటర్, ట్రాన్స్కో తదితర శాఖల అధికారులతో పాటు, టౌన్ ప్లానింగ్ అధికారులు వెరిఫై చేసి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది.




మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944

## ప్రమాదాల నివారణ కొరకు కట్టుదిట్టమైన చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 28, ప్రజాపాలన :జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణ కొరకు సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా రహదారి ప్రమాదాల నివారణ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు మరియు రవాణా శాఖ ద్వారా జీ.ఓ.ఎం.ఎస్. నం.20 ప్రకారం జారీ చేసిన నూతన మార్గదర్శకాల మేరకు జిల్లాలో భద్రతా నియమాలు పాటించేలా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమ, నిబంధనలు పాటించాలని, వాహనానికి సంబంధించిన లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, భీమా, పొల్యూషన్ ఇతరత్రా అన్ని ధృవపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, వైద్య ఆరోగ్య, రవాణా, రోడ్డు-భవనాలు, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రతినిధులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహం అన్ని విషయాల్లో ఘనమైది



మధిర రూరల్ సెప్టెంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి వివాహం అన్ని విషయాల్లో ఎంతో ఘనమైనధని వైయస్సార్ తెలంగాణ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రసాదరావు రాజమణీ దంపతులు పేర్కొన్నారు. బుధవారం బైబిల్ మిషన్ పెరువంచ పాస్టర్ బేతంపూడి మహిమాకర్ తేజ, మంజుల వివాహం పెనుబల్లి సప్తపది కల్యాణ మండపంలో బైబిల్ మిషన్ సత్తుపల్లి పాస్టర్ రెవ.బి.వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్సార్ తెలంగాణ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల ప్రసాద రావు రాజమణి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన వధూవరులు కష్టంలోనూ సుఖంలోనూ అన్ని విషయాల్లో కలిసిమెలిసి ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యాక్రమంలో బైబిల్ మిషన్ పెనుబల్లి పాస్టర్ రాకడ రాజు, బేతంపూడి మర నాదరావు నిర్మల రాణి జిల్లా కోర్టు న్యాయవాది మద్దెల నవీన్ కుమార్ దీవెన దంపతులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు బియ్యం పంపిణీ చేసిన తాసిల్దార్ కర్ర అనిత



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 29 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని మంచాల మండల్ తహసీల్దార్ కర్ర అనిత విఆర్ ఏ 66 వ రోజులనుండి సమ్మె చేస్తున్నారు వారి కి రెండే నెలలనుండి జీతాలు రావటం లేదు అని దసరా కానుకగా 25కేజిల బియ్యం మరియు నిత్యావసర సరుకులు 20 మంది వి ఆర్ ఏ లకు కానుకగా ఇవ్వడం జరిగింది మరియు మంచాల మండల్ వి ఆర్ ఏ లు తహసీల్దార్ అనిత గారికి కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కారిక్రమములో ఆర్ ఐ శ్వేతా . జిల్లా ప్రధాన కార్యదర్శి యాట భాస్కర్ . ఇబ్రహీంపట్నం డివిజన్ చైర్మన్ బుద్ధి రాజేష్ మంచాల మండల్ అధ్యక్షులు పంది నాగరాజు .మణికంఠ.వెంకటేష్.నాగరాజు . మరియు మంచాల మండల్ వి ఆర్ ఏ లు పాలుగొన్నారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

హైదరాబాద్: నగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, పంజాగుట్ట, ఎల్బీనగర్, వనస్థలిపురం, బి.యన్.రెడ్డినగర్, నాగోల్, చైతన్యపురి, కొత్తపేట, హాయత్?నగర్, పెద్దఅంబర్?పేట, చంపాపేట, సరూర్?నగర్, సైదాబాద్ భారీ వర్షం పడింది. ఎల్బీనగర్ చౌరస్తా నుంచి 4 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మళ్లీ మొదలైన మాయదారి వాన రాష్ట్రాన్ని వదలడం లేదు. మంగళవారం కూడా రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల భారీ వర్షం పడింది. ప్రభావిత ప్రాంతాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. మరో రెండ్రోజులు వానే రాష్ట్రంలో బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్‌లోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతం, పరిసర ప్రాంతాలలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం మంగళవారం కూడా కొనసాగిందని.. ఈ క్రమంలో సముద్ర మట్టానికి 3.1 కిమీ ఎత్తు వరకు వ్యాపించిందని సంచాలకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రభావంతో రెండ్రోజులపాటు తేలికపాటి, మోస్తరు, భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని తెలిపారు.

# బూర్గంపాడు మండలంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు....



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా పాలన.మొరంపల్లి బంజర గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు మొరంపల్లి బంజర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %d% పినపాక శాసనసభ్యులు %d% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు సమక్షంలో కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి సుమారు 150 కుటుంబాలు సీఎం కేసీఆర్ గారు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరారు, వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు గారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు గారు మాట్లాడుతూటిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతున్నదని అన్నారు, ప్రధానమంత్రి మోడీ , పాలనలో దేశం అన్ని రంగాలలో వెనకబడి పోతుందని అన్నారు. ప్రస్తుతరణం లో సీఎం కేసీఆర్ సేవలు దేశానికి ఎంతో అవసరమని ప్రజలు మనసారా ఆశీర్వదించాలని కోరారు., దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు బీమా ,ఇస్తున్నారని అన్నారు., వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇస్తుంటే కేంద్రం మాత్రం మోటార్లకు మీటర్లు పెట్టాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ సర్కార్ కార్పొరేట్ దాఖానాలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలను తీర్చిదిద్ది పేదలకు వైద్య సేవలను అందిస్తుందని, కెసిఆర్ కిట్టు ద్వారా మగ బిడ్డ జన్మిస్తే రూ.12 వేలు, ఆడబిడ్డ జన్మిస్తే రూ.13 వేలు అందిస్తున్నారు అన్నారు, తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ గారి పాలనే శ్రీరామరక్షని తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే సంకల్పంతో మిషన్ భగీరథ పథకాన్ని ఏర్పాటుచేసి విజయవంతంగా అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతున్నదన్నారు. ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు అందించాలని సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి ఇంటింటికి రక్షిత మంచినీరు అందిస్తున్నారు,సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి రు.10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది అలా అందించిన ప్రభుత్వ సహకారంతో 30 రకాల వివిధ వ్యాపారాలను చేసుకుని జీవితంలో ఎదగాలనే సంకల్పంతో తోడ్పాటు ను అందించేందుకు తగు చర్యలు తీసుకుంటుందన్నారు, బిజెపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాలు ఏంటి సంక్షేమ పథకాల అమలు చేయడం లేదన్నారు బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారం నమ్మొద్దు అన్నారు, ప్రధానమంత్రి మోదీ ఈ పథకాలన్నీ ఎత్తువేయాలని ప్రమాణాన్ని తయారు చేస్తున్నారని అన్నారు, కేంద్ర ప్రభుత్వం ఉచితాలు బంధు చేయాలని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, స్థానిక ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, నియోజవర్గ వర్కింగ్ యూత్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణ, టిఆర్ఎస్ నాయకులు సానికొమ్ము శంకర్ రెడ్డి, వేడగం లక్ష్మీనారాయణ రెడ్డి, గాది నర్సిరెడ్డి, ఎక్కంటి శ్రీనివాస్ రెడ్డి, కైపు సుబ్బరామిరెడ్డి, చేతుల పెద వీరాజు,బిట్రా సాయిబాబా చుక్కపల్లి బాలాజీ, సర్పంచులు కుంజా చిన్నబ్బాయి, భూక్య శ్రావణి, భూక్య భారతి, రెడ్డిపాలెం ఉపసర్పంచ్ ఎడమ కంటి ఝాన్సీ లక్ష్మి, తోటమల్ల సరిత, నాయకులు, కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

## మధిరలో పెట్రేగిపోతున్న హిజ్రాలు

**దసరా మామూళ్లు కోసం కోల్డ్ స్టోరేజి యజమానిపై దాడి చేసిన హిజ్రాలు**

**దాడిని ఖండించిన హిజ్రాల సంక్షేమ సంఘం**



మధిర సెప్టెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధిగతంలో పెద్దపెద్ద పట్టణాలకే పరిమితమైన హిజ్రాల దాడులు తాజాగా మధిర పట్టణంలో చోటు చేసుకోవటం పట్టణ ప్రజలను వ్యాపారును భయభ్రాంతులకు గురిచేసింది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొంతమంది హిజ్రాలు మధిరకు చేరుకొని డబ్బులు ఇవ్వని వ్యక్తులపై దాడి చేయడం దూషించడం గత కొంతకాలంగా మధిరలో తరచుగా జరుగుతోంది. హిజ్రాల వల్ల రాత్రిపూట గృహాలకు చేరే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రోజురోజుకీ వారి ఆగడాలు పెరిగిపోతున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా వాహనదారులను, ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ముఖ్యంగా మధిర రైల్వే గేటు వద్ద హిజ్రాలు కాపుగాసి ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వాహనదారులను వెంటపడి వేధించి డబ్బులు ఇచ్చే వరకు వదలడంలేదు. తాజాగా మంగళవారం రాత్రి మధిర పట్టణంలో ఇల్లెందలపాడు సమీపము నందు ఉన్న కోల్డ్ స్టోరేజీ యజమానిపై హిజ్రాలు దసరా మామూలు కోసం దాడి చేసి గాయపరిచిన సంఘటన సంచలనం సృష్టించింది. దసరా మామూళ్లు కోసం కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం వద్దకు 25 మంది ఆంధ్రకు చెందిన హిజ్రాలు 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంత మామూళ్లు ఇవ్వలేనని కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం చెప్పడంతో విచక్షణ కోల్పోయిన 25 మంది హిజ్రాలు కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యంపై దాడి చేసి విచక్షణారహితంగా గాయపరిచారు.గతంలో మధిర ప్రాంతంలో ఇటువంటి సంఘటన జరగలేదు. ఇప్పటివరకు పట్టణంలో ఎక్కడైనా వివాహం జరిగిన ఓణీలు ఫంక్షన్ జరిగినా హిజ్రాలు ప్రవేశించి డబ్బులు డిమాండ్ చేయటం జరుగుతుంది. ఎవరైనా డబ్బులు లేవు అంటే అక్కడ హిజ్రాలు పెద్ద వివాదాన్ని సృష్టిస్తున్నారు. వీళ్ళతో ఎందుకులే అనుకోని శుభకార్యాలు నిర్వహించేవారు ఎవరికి చెప్పుకోలేక వారు అడిగింది ఇచ్చి పంపిస్తున్నారు. తాజాగా మాముళ్ళు కోసం వచ్చిన హిజ్రాలు ఏకంగా దాడులకు పాల్పడటం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. పోలీసులు దీనిపై దృష్టి సారించి ఇకమీదట ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు కోరుచున్నారు. దీనిపై తెలంగాణ హిజ్రాల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు దోమల మేరి మాట్లాడుతూ మధిరలో జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొంతమంది హిజ్రాలు ఇటువంటి సంఘటనకు పాల్పడుతున్నారని, చట్టం ప్రకారం దాడి చేసిన హిజ్రాలపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ సంఘటన సాకుగా చూపించి హిజ్రాలందరిని నేరస్తులుగా చూడవద్దని ఆమె కోరారు.

## సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం



ప్రజా పాలన ప్రతినిధి. నవాబుపేట, రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని జెడ్పిటిసి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం నవాబుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఆ సంఘం అధ్యక్షుడు చైర్మన్ అధ్యక్షతన మాదెమోని నర్సింహులు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పాలకుల పాలనలోఎదుర్కొన్న సమస్యలను సమూలంగా పరిష్కరించేందుకు ప్రస్తుతం తెరాస ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే బ్యాంకులు, సహకార సంఘాల ద్వారా విరివిగా రుణ సహాయాలను అందించడంతోపాటు రైతుబంధు, రైతు బీమా తదితర పథకాల ద్వారా వారికి బాసటగా నిలుస్తుందని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సంఘం చైర్మన్ నర్సింలు మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా ప్రతి సంవత్సరం మండలంలోని రైతులకు దీర్ఘకాలిక,స్వల్పకాలిక రుణాలను అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నామని అన్నారు. గతంలో సంఘం నుండి రుణాలను పొందిన రైతులు తమ రుణ బకాయిలను వెంటనే చెల్లించి తోటి రైతులకు రుణాలు మంజూరు చేసేందుకు సహకరించాలని చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ అనంతయ్య, వైస్ ఎంపీపీ సంతోష్ , రెడ్డిమహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ డైరెక్టర్ చెన్నయ్య, పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడు పాశం గోపాల్ ,సంఘం సిఈఓ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవఖానలో ఒప్పంద ఉద్యోగాల జాబితా

**జిల్లా వైద్యాధికారి పాల్వన్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 28 సెప్టెంబర్ ప్రజా పాలన : పల్లె దవఖానలో పనిచేయుటకు ఒప్పంద ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న వారిలో ఎంపిక జాబితాను ఆన్లైన్ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నదని జిల్లా వైద్యాధికారి పాల్వల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖలోని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎం.ఎల్.హెచ్.పి) పల్లె దవఖాన లో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేయుటకు అర్హులైన ఎంబిబిఎస్, బిఎఎంఎస్, నర్సింగ్ అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వకరించడం జరిగిందని, అట్టి దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన వారి ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి కార్యాలయంలో vikarabad.telangana.gov.in వెబ్ - సైట్ లో పొందుపర్చడం జరిగిందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి పాల్వన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఇట్టి లిస్ట్ ను పరిశీలించుకొని ఈనెల 29 నుండి 30 వరకు ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వారు నేరుగా కార్యాలయంలో సంప్రదించగలరని వారు కోరారు.



ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 29, సెప్టెంబరు 2022

## జోడో యాత్రపై రాజస్థాన్ నీలినీడలు

కాంగ్రెస్ లేకుండా ప్రత్యామ్నాయ ఫ్రంట్ ఏర్పాటు చేయలేమని గతవారం బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. ఈ వ్యాఖ్యలో వాస్తవం లేదని చెప్పలేము. గత కొన్ని సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే ప్రాంతీయ పార్టీలకే ఎక్కువ సీట్లు వచ్చాయి. మొత్తం 545 లోక్‌సభ సీట్లకు గాను కాంగ్రెస్‌కు 2004లో 145బీ 2009లో 206 సీట్లు మాత్రమే వచ్చాయి. అయినప్పటికీ కాంగ్రెస్ సారథ్యంలో యూపీఏ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆ రెండుసార్లూ 320 మందికి పైగా లోక్‌సభ సభ్యుల మద్దతుతో యూపీఏ ప్రభుత్వాలు నడిచాయి. బిఎస్‌పి, ఎస్‌పి, ఆర్‌జెడి, జనతాదళ్(ఎస్), కేరళ కాంగ్రెస్, ఇతర చిన్నా చితక పార్టీలతో పాటు వామపక్షాలు ఆ పదేళ్లూ కాంగ్రెస్ నేతృత్వంలోని సంకీర్ణ సర్కార్‌కు అండగా నిలిచాయి. నిజానికి 2014 తర్వాత కూడా బిజెపి, కాంగ్రెసేతర పార్టీల బలం ఏ మాత్రం తగ్గలేదు. తగ్గిందల్లా కాంగ్రెస్ బలం మాత్రమే. కనీసం వందసీట్లు కూడా కాంగ్రెస్ దాటకపోతే దేశంలో బిజెపి ప్రత్యామ్నాయ ఫ్రంట్ ఏర్పడడం ఎలా సాధ్యమవుతుంది? బిజెపి జాతీయ కార్యాలయంలో మంగళవారం వివిధ రాష్ట్రాల పార్టీ ఇన్‌చార్జిలు, జాతీయ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శుల సమావేశాలు రోజంతా జరిగాయి. ఈ ఏడాది జరిగే గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలతో పాటు మరో రెండేళ్లలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి చేపట్టాల్సిన వ్యూహరచన గురించి వారు గంటల తరబడి చర్చలు జరిపారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సాధించలేకపోయిన 144 సీట్లను ఈసారైనా సాధించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ గురించి కొద్ది రోజుల క్రితం చర్చించారు. నిజానికి 2024 లోక్‌సభ ఎన్నికలకు బిజెపి ఎప్పుడో సన్నాహాలు ప్రారంభించింది. ప్రతి ఒక్క లోక్‌సభ సీటుపై దృష్టి కేంద్రీకరించింది. ఉదాహరణకు పంజాబ్‌లో పాటియాలా లోక్‌సభ సీటు సాధించడం కోసం కెప్టెన్ అమరీందర్ సింగ్‌ను, దక్షిణ గోవా లోక్‌సభ సీటును సాధించడం కోసం మాజీ ముఖ్యమంత్రి దిగంబర్ కామత్‌ను చేర్చుకుంది. ఎవరెవరిని ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేయించాలి, ఏ రాష్ట్రంలో ఎవరిని ముఖ్యమంత్రిగా నియమించాలన్న విషయమై బిజెపిలో అంతర్గత చర్చలు ఎప్పటి నుంచో జరుగుతున్నాయి. ప్రతి రాష్ట్రంలోనూ చిన్న చిన్న పార్టీల్లో వేటిని కలుపుకుపోవాలన్న విషయమై బిజెపిలో స్పష్టత ఉన్నది. బిహార్‌లో పర్యటించినప్పుడు హోంమంత్రి అమిత్ షా మాజీ ముఖ్యమంత్రి జీతన్ రాం మాంఝీకి సందేశం పంపారు. 2024 ఎన్నికల్లో 2019లో వచ్చిన ఫలితాలు పునరావృతం కావడం కష్టమని, తమకు కనీసం 50కి పైగా సీట్లు తక్కువ వచ్చే అవకాశాలున్నాయని బిజెపిలో చర్చ జరుగుతోంది. మళ్లీ మెజారిటీ సీట్లను సాధించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తూనే ఈ లోపే పలు ఇతర పార్టీలను కలుపుకుని ఎన్డీఏను బలోపేతం చేయక తప్పదని బిజెపి అగ్రనాయకత్వం భావిస్తోంది. కొత్త రాష్ట్రాల్లో విస్తరించేందుకు ప్రణాళికలు వేస్తోంది.

రాబోయే రెండేళ్లలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కానీ, 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కానీ విజయం సాధించేందుకు కాంగ్రెస్ ఫలానా వ్యూహరచన చేస్తుందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవు. 2024లో బిజెపి, సహజంగానే పదేళ్ల తమ పాలన పట్ల వ్యతిరేకతను ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. అయినా బీజేపీతో ముఖాముఖి బలంగా పోటీ పడే రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ ఏమి చేస్తున్నదో ఎవరికీ స్పష్టత లేదు! ఒకో రాష్ట్రంలో విస్తరించేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ చేస్తున్నంత కృషి కూడా కాంగ్రెస్ ప్రదర్శించడం లేదు. ఇతర పార్టీలను కలుపుకునేందుకు కాంగ్రెస్ చేస్తున్న యత్నాలు ఏమీ కనపడడం లేదు. పార్లమెంట్ జరిగినప్పుడు మోదీ ప్రభుత్వ విధానాలపై, కొన్ని బిల్లులపై వ్యతిరేకత ప్రదర్శించేందుకు ఏకమైన ప్రతిపక్షాలు పార్లమెంట్ సమావేశాలు పూర్తయిన తర్వాత ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. సెప్టెంబర్ 7 నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రారంభించిన భారత్ జోడో యాత్రకూ ఎన్నికలకూ సంబంధం లేదని చెబుతున్నారు. ఈ ఏడాది ఆఖరులో జరిగే గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లలో రాహుల్ యాత్ర ప్రవేశించడమే లేదు. కాంగ్రెస్ బలోపేతం కావాల్సిన చారిత్రక ఆవశ్యకత ఉన్న ఉత్తర ప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ ఒకటి రెండు రోజులకు మించి పాదయాత్ర జరపడం లేదు. మరి రాహుల్ గాంధీ ఈ యాత్ర ఎందుకు చేపట్టినట్లు? గత నెల 22న రాహుల్ గాంధీ కొన్ని ప్రజాసంఘాలకు తన యాత్ర లక్ష్యాలను వివరించారు. ఆర్థిక అసమానతలు, కుల, మత, భాషాపరమైన విభేదాలు, సమాఖ్య స్ఫూర్తికి జరుగుతున్న నష్టం, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాయడంపై దేశ ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతం చేయడమే తన లక్ష్యంగా రాహుల్ గాంధీ ప్రకటించారు. కాని ఆయన పాదయాత్ర చాలా సరదాగా సాగుతున్నట్లు కనిపిస్తోంది. రాజస్థాన్‌లో కాంగ్రెస్ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుండగా ఆయన పిల్లలతో బంతి ఆట ఆడుతూ కనపడ్డారు. భారత్ జోడో యాత్రను కాంగ్రెసేతర సంస్థలు, వ్యక్తులు తీసుకున్నంత సీరియస్‌గా రాహుల్ తీసుకున్నారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఈ యాత్ర కాంగ్రెస్‌ను ఒక సంఘటిత శక్తిగా మార్చి దేశానికి దిశా నిర్దేశం చేయగల శక్తిని సమకూర్చుకోగలదని, భావసారూప్యత గల ఇతర శక్తులను కూడా తనతోపాటు కలుపుకు పోగలదని అనేక మంది భావించారు. భారత్ జోడో యాత్ర ప్రారంభించినప్పుడు భారతీయ జనతా పార్టీ కూడా కొంత ఉలిక్కిపడి కాంగ్రెస్‌పై దాడులు ప్రారంభించింది. అదే సమయంలో తన రాజకీయ కార్యాచరణను కూడా వేగవంతం చేసింది. భారత్ జోడో యాత్ర మూలంగా రాజకీయంగా దేశంలో కొంత కదలిక ఏర్పడుతుందనుకుంటున్న సమయంలోనే రాజస్థాన్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తింది. ఈ సంక్షోభం భారతీయ జనతా పార్టీ మూలంగానో, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల దాడుల వల్లనో సంభవించింది కాదు. ఈ సంక్షోభం కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల నిర్వహణలో ఉన్న లోపం వల్ల, కాంగ్రెస్ నాయకత్వంపై పార్టీ నేతలకు విశ్వాసం లేకపోవడం వల్ల తలెత్తింది. కాంగ్రెస్ పార్టీ తన సంస్థాగత ఎన్నికల కార్యక్రమం ప్రకటించినప్పుడు, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాత్ సహా పలువురు నేతలు పార్టీ అధ్యక్ష ఎన్నికల బరిలో దిగేందుకు ఉత్సుకత ప్రదర్శించినప్పుడు, తాను పోటీ చేయబోనని రాహుల్ గాంధీ ప్రకటించినప్పుడు కాంగ్రెస్‌లో నిజంగా ఆరోగ్యవంతమైన ప్రజాస్వామ్య ప్రక్రియ ప్రారంభమైందని చాలా మంది భావించారు. ఒక వైపు బిజెపిలో మోదీ, అమిత్ షాలు నిర్ణయించిన వ్యక్తే పార్టీ అధ్యక్షుడుగా ఎటువంటి ఎన్నికలు లేకుండా జరుగుతున్నప్పుడు కాంగ్రెస్‌లో పలువురు పోటీపడడం ఒక మంచి సంప్రదాయానికి తెరలేపినట్లు సంకేతాలు వెళ్లాయి. కాంగ్రెస్ వ్యూహం కొంత ఆసక్తిగా మారిన నేపథ్యంలో రాజస్థాన్ సంక్షోభం ఆ పార్టీ నేతల విజ్ఞతను ప్రశ్నార్థకం చేసింది. ఒక వైపు సంస్థాగత ఎన్నికల ప్రక్రియ జరుగుతుండగా, అవి పూర్తి కాకముందే రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాత్‌ను మార్చి సచిన్ పైలట్‌ను ముఖ్యమంత్రిగా నియమించాలని ఎందుకు నిర్ణయించారు? కాబోయే కొత్త అధ్యక్షుడి నిర్ణయాధికారానికి ఎందుకు వదలలేదు.

### తన కలంతో గరగరల్ సవరించ బూనిన..

# మహాకవి గు ర్రం జాషువా



సమాజంలోని సామాజిక అసమానతలపై , పేదరికం, అంటరానితనాలపై, మతమౌఢ్యం, చాందసవాదం, సాంస్కృతిక పునరుజ్జీవనం, దేశభక్తి, కవులు, కళలు పై ఇలా 200 పైగా అనేక సామాజిక అంశాలపై, నవమా జంలోని అసమతౌల్యతలను తన ధిక్కార స్వరంతో, తన కలంతో గరగరల్ సవరించ బూనిన మహాకవి గు ర్రం జాషువా. కవి దిగ్గజ, నవయుగానికే కవి చక్రవర్తి గాను, కవితా విశారద, కవి కోకిల, మధుర శ్రీనాథ, విశ్వ కవి సామ్రాట్, కళా ప్రపూర్ణ, పద్మభూషణ్ వంటి బిరుదాలను అందుకోవడమే కాకుండా తిరుపతి వేం కట కవులంతటి వారి చేత తన పాదమునకు గండి య పెండేరాన్ని ధరింప చేసుకున్న కవిదిగ్గజం గుర్రం జాషువా.

" ఏనాడు మా కావ్య సృష్టికర్తల జిహ్వా<br>
విశ్వ సత్యము నాలపింపగలదో"

అంటూ.. కవి అన్నవాడు విశ్వ సత్యాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయం వంటి అంశాలను ఆలపించాలని కోరుకుంటాడు.

"కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి<br>
స్వార్థలోలురు నా భుక్తిననుభవింత్రు<br>
కర్మ మన నేమో దానికీ కక్షయేమో<br>
ఈశ్వరునిచేత రుజువు చేయించవమ్మా"

అంటూ గబ్బిలంలో కర్మ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన హైందవ మతాన్ని దునుమాడుతాడు.

"సగరమాంధాత్రాది షట్ చక్రవర్తుల<br>
యంకసీమల నిల్పినట్టి సాధ్వి<br>
కమల నాభుని వేణుగాన సుధాంబుధి<br>
మునిగితేలిన పరిపూత దేహ"

అంటూ ఒక వందేమాతరం, జనగణమన వాటికి సరితూగే అంతటి ప్రాచుర్యం పొందిన భరతమాత అనే దేశభక్తి ఖండకావ్యం లో చెప్పిన జాషువా,

"నేను చిందులాడి నేను డప్పులు కొట్టి<br>
అలసి సొలసి సత్తి కొలుపు కొలువ<br>
ఫలితమెల్ల నొరులు భాగించుకొని పోవు<br>
నీచమైన భూమి చూచినావే"

అంటూ పుణ్యం సమాన పంపిణీ గావించబడలేదని తన మాతృ భూమిపై జరిగే అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఆక్రోశిస్తాడు.

ఇంతకంటే సామ్యవాద భావన ఏమున్నది?

"ప్రతిమల పెండ్లి సేయుటకు<br>
వందలు వేలు వేయించుగానిదుః<br>
ఖిత మతులైన పేదల పకీరుల<br>
శూన్యములైన పాత్రలన్<br>
మెతుకు విదల్ప దీ భరతమేదిని<br>
ముప్పది మూడు కోట్ల దేవత<br>
లెగవడ్డ దేశమున భాగ్యవిహీనుల<br>
క్షుత్తులారునే"

హైందవ సంస్కృతిలోని చాందస భావాలను మూస భావనలను. తొలగింప ప్రయత్నం చేస్తాడు.

గబ్బిలంలో పక్షికి వివరించే సందర్భంలో

"ధర్మమునకు పిరికితన మెన్నడును లేదు<br>
సత్య వాక్యమునకు జావు లేదు"

అంటాడు. సత్యాన్ని చెప్పవలసినచోట తన ధిక్కార స్వరంతో అద్భుతంగా ఆవిష్కరిస్తాడు.

తమ జీవితకాలమంతయు అనేక ఈతి బాధలను అనుభవించిన జాషువా తనకు ఇద్దరే ఇద్దరు మిత్రులని ఒకటి పేదరికం రెండు అంటరానితనం అని చెప్పుకుంటాడు. అందుకే అంటరానితనంలో ఎంతోమంది గొప్ప వ్యక్తులు అణిచివేయబడ్డారని ఎన్నో నైపుణ్యాలు అణిచివేయబడ్డాయని ఆక్రోసిస్తాడు.

"ఎంత కోయిల పాట వృధయయ్యెనో కదా<br>
చిక్కు చీకటి వన సీమలందు<br>
ఎన్ని వెన్నెల వాగు లింకి పోయెనొ కదా<br>
కటిక కొండల మీద మిటకరించి<br>
ఎన్ని కస్తురి జింక లీడేరెనో కదా<br>
మురికి తిన్నెల మీద పరిమళించి<br>
ఎన్ని ముత్యపురాలు భిన్నమయ్యెనొ కదా<br>
పండిన వెదురు జంపముల లోన<br>
ఎంత గంధ వహన మెంత తంగెడి జున్ను<br>
ఎంత రత్న కాంతి ఎంత శాంతి<br>
ప్రకృతి గర్భమున భగ్నమైపోయెనో<br>
పుట్టరానిచోట పుట్టుకతన"

అని చెప్పుకుంటాడు జాషువా.

అంటరానితనం ఎంతటి నీచమైనదో తన రచనలన్నిటిలోనూ దానిని కడిగిపారేయాలని తలుస్తాడు.

"వాని తల మీద బులిమిన పంకిలము<br>
కడిగి కరుణింప లేదయ్యొ గగనగంగ<br>
వాడు చేసుకున్న పాప కారణమేమో<br>
ఇంతవరకు వానికెరుకలేదు"

అని రోధిస్తాడు జాషువా.

నిమ్న జాతుల కన్నీటి నీరదములు పిడుగులై దేశమును కాల్చివేస్తాయి అంటాడు. వారు కన్నీరు పెడితే ఈ దేశానికి అరిష్టమని తలుస్తాడు.

ఈ దేశానికి ఇప్పుడున్న విద్య ఎలాంటిది కావాలో ఊహిస్తాడు. అంధ విశ్వాసాలను, మూఢత్వాలను, సనాతన దురాచారాలను పరిత్యజించి ప్రశ్నించే విద్యావ్యవస్థ, హేతుకీకరణ చూపు విద్య ఈ సమాజానికి అవసరమని భావిస్తాడు.

"ఏనాడు మావిద్య లినుపసంఘమునందు<br>
చిలుము పట్టక ప్రకాశింపగలదో<br>
ఏనాడు మా జాతి దృష్టి మాంద్యము వాసి<br>
చుట్టుపక్కల దేరి చూడగలదో "

అంటూ...

" జనులన్ బీలిచి పిప్పి జేసెడు<br>
దురాచారంబులన్ గాల మ<br>
ట్టని విద్యాబలమేల? విద్యయన<br>
మౌఢ్యవ్యాఘ్రి కింపైన భో<br>
జనమా? వొనవు వ్రాతకోతలకు<br>
రక్షాబంధమా? ఎందుకీ మనుజత్వంబు<br>
నొసంగలేని చదువుల్ వైరేయపుం<br>
మైకముల్"

మానవత్వం ఉన్న విద్య కావాలని కోరుకుంటాడు జాషువా. సమతను బోధించలేని చదువులు, పదివేల మతాలు నూరు వ్రతాలు ఎందుకని జాషువా ప్రశ్నిస్తాడు.

క్రూరులు, కుత్సితులు, అస్మదీయులు నా హక్కులు దోచుకొని నన్ను ఊరి బయటకు నెట్టినారని ఇప్పుడు నన్ను ఓదార్చు చున్నారని ఒకచోట వాపోతాడు జాషువా.

కాల్పనిక కవిత్వం లేదా భావ కవిత్వం ఒకవైపు స్త్రీ అంగాలను వర్ణిస్తూ, చలనం లేని దేవుళ్ళ పెండ్లిండ్లు జరుపుతూ ప్రతి సంవత్సరం ఆ పేరుతో దందా నడిపే విధానాన్ని ఎండగడతాడు జాషువా. కాల్పనిక కవిత్వ వాదులు దాడులు చేసినా పట్టించుకోడు జాషువా.

జాషువా కవిత్వాన్ని వ్రాయడం మొదలుపెట్టిన ఆ సమయంలో ఒకవైపు భావ కవిత్వం మరోవైపు అభ్యుదయ కవిత్వం లేదా విప్లవ కవిత్వం అలరారుచున్న ఆ సమయంలో సామాజిక మార్పు కోరుతూ తను చేసిన రచనలు ఎంతో పేరు గడించాయి.

"గవ్వకు సాటి రాని పలుగాకుల<br>
మూకలసూయ చేత<br>
నన్నెవ్విది దూరినన్ నను వరించిన శారద<br>
లేచిపోవునే ఇవ్వ సుధా స్థలం బొడమరే<br>
రసలుబ్దుల్ ఘంటమూనెదన్ రవ్వలు<br>
రాల్చెదన్ గర గరల్<br>
సవరించెదనాంధ్రవాణినకిన్"

చెప్పడం ద్వారా తన గొప్పతనం ఏమిటో చెప్పకనే చెబుతాడు జాషువా.

సత్య హరిచంద్ర పౌరాణిక నాటకాన్ని బలిజేపల్లి లక్ష్మీకాంతం గారు రాశారు అన్న సంగతి అందరికీ విధితమే. కానీ కాటిసీను నందు జాషువా చే రచింపబడిన స్మశాన వాటిక నందలి ఆరు పద్యాలతో సత్య హరిచంద్ర పౌరాణిక నాటకానికి అత్యధిక ప్రజాదరణ వచ్చిందని చెప్పవచ్చు. అంతటి ప్రభావశీలి గుర్రం జాషువా.

తను రాసిన ఏ ఖండకావ్యమైనా సరే ఒక్కో రీతిలో సాగుతూ నవరసాలను కురిపిస్తుంది.

"కులమతాలు గీసుకున్న గీతలజొచ్చి<br>
పంజరాన కట్టుబడను నేను<br>
నిఖిల లోకమెట్లు నిర్ణయించిన నాకు<br>
తరుగు లేదు విశ్వ నరుడ నేను"

అని తనకు తాను విశ్వనరుడనని చెప్పుకున్న ధీశాలి.

తను రాసిన పిరదౌసి కళాఖండంలో నుంచి

" రాజు మరణించె నొక తార రాలిపోయె<br>
కవియు మరణించె నొక తార గగనమెక్కె<br>
రాజు జీవించె రాతి విగ్రహములందు<br>
సుకవి జీవించె ప్రజల నాల్కల యందు"

సామాజిక రుగ్మతలపై అనేక సమస్యలపై, సామాజిక అలజడులపై తన కలాన్ని త్రిశూలంగా జేసి మదమెక్కిన ఏనుగును మావటి మలచిన విధంగా ఈ సమాజాన్ని మలచటానికి ప్రయత్నించిన జాషువా నిజంగా ప్రజల నాలుకల యందు ఉ న్నాడు అని చెప్పడానికి ఏమాత్రం సందేహం లేదు. ఇందుకు తార్కాణం రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాక తెలుగు భాషాభిమానులు ఎక్కడ ఉన్నా వాడవాడలా పల్లె పల్లెనా జాషువా జయంతి, వర్ధంతి ల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడమే.

"అస్పృశ్యుడని నిన్ను ధూర్తలోక<br>
మెల్ల దూషించినన్ గాని<br>
భావకవుల భ్రాంతి లోక వరుస<br>
లందు చేర్చ కుండినగాని<br>
చిల్లగవ్వకు సాటి రాని లోకుల్<br>
నిన్ను పరిహసించినగాని<br>
దళిత సామ్యవాద భావజాలము<br>
చంక నెత్త కుండినగాని<br>
దళిత క్రైస్తవుడాని కవి కులము<br>
నుండి వెలివేసినన్ గాని<br>
పురాణాలన్ని పుక్కిట బట్టావని<br>
కులము నిన్ను దూరముంచినన్ గానీ<br>
పంజరాన కట్టుబడని ఓ జాషువా<br>
కవితా విశ్వమందు ధృవతారవే నీవు<br>
బుధజనుల భూమి యందవతరించిన<br>
శృతగిరి వాసుడా చెల్లంతు మిదిగో నీకు<br>
నిండు జోహార్లివియే.



**ఆదూరి వెంకట రత్నం**<br>
**కవి,గాయకులు మరియు వక్త.**<br>
**మండల విద్యాశాఖాధికారి**<br>
**మరియు రాష్ట్ర అధ్యక్షులు**<br>
**ఆంధ్రప్రదేశ్ మండల**<br>
**విద్యాశాఖాధికారుల సంఘం**

## విశ్వ కవి జాషువా

తీవ్రమైన జీవన సంఘర్షణనుండే జాషువా కవితావధూటి పుట్టింది. అందుకే.....

"నా కవితా వధూటి వదనంబు నెగాదిగా జూచి రూపురేఖా కమనీయ వైఖరులు గాంచి భళీభళీయన్నవారే మీదేకులమన్న ప్రశ్న వెలయించి చివాలున లేచి పోవుచో. బాకున గ్రుమ్మినట్లుగున్ పార్థివచంద్ర..! వచింపసిగ్గగున్"

పాపం సున్నిత మనస్కుడైన ఆ సుకవి మనసు ఎంత గాయపడినదో....?

అయినా విశ్వనరుడను నేనంటూ ఎంతో ఆత్మవిశ్వాసం ప్రకటిస్తాడు...

"కులమతాలు గీసిన గీతన జొచ్చి పంజరనాకట్టువడను నిఖిల లోకములు ఎటు నిర్ణయుంచుకున్న నాకేమి తిరుగులేదు సకలజనులకు విశ్వనరుడను నేను నాగు తిరుగులేదు"...."మత పిచ్చిగాని, వర్ణోన్నతిగాని, స్వార్థ చింతనము గానీ నా కృతులందుండదు" అని జాషువా స్పష్టపరిచారు.లిఎవరూ చూడని చీకటి కోణాలను చూడగల క్రాంతదర్శి జాషువా. వారి కవిత్వంలో జీవన సంఘర్షణలనేకం. తాత్విక దృక్పథంతో..."ఇచ్చోటనే సత్కవీంద్రుని కమ్మని కలము నిప్పులలో గటిగిపోయే" అన్న పద్యం తీవ్రమైన తాత్వికతను కలిగింపచేస్తుందిలిసంప్రదాయ పద్ధతిలో తన కవితా పాటవాన్ని తెలుగు ప్రజలకు వివిధ సాహిత్య ప్రక్రియల్లో రుచి చూపించిన ఈ కవి విశారదుడు – ఆ నాటికి ఏ తెలుగు కవి భారతీయ సాహిత్య రంగంలో సాధించలేనన్ని విశిష్ట స్థానాలను, అవార్డులను, పదవులను పొందారు.లితండ్రి వీరయ్య, తల్లి లింగమాంబల ప్రేమసాక్షిగా అంకురించిన ఈ పుష్పం చిన్ననాటి నుండే సాహితీ పరిమళాలను వెదజల్లుతూ అందరి దృష్టిని ఆకర్షించింది. విద్యాబుద్ధులలో ఎంతో నేర్పరి అయినప్పటికీ గవ్వకు సాటిరాని కొందరు కాకుల్లాగా పొడిచి అవమానించే ప్రయత్నం చేసినప్పుడు...."గవ్వకు సాటిరాని పలుగాకుల మూకల సూయచేతనన్నె విధిదూరినన్ ననువరించిన శారద లేచిపోవునే...?యివ్వసుధ్హా లింబొడమరే రసలబ్దులు? గంటమూనిదెన్‌రవ్వలు రాల్చేదన్ గరగరల్ పచరించెద నాంధ్రవాణికిన్"అంటూ తీవ్రంగా గర్జించారు...మద్రాసులో రేడియో ప్రయోక్తగా, ఆకాశవాణిలో ప్రొడ్యూసర్‌గా అనేక ఉద్యోగాలు చేశారు. వివిధ సాహితీ ప్రక్రియల్లో అందెవేసిన చెయ్యి. కవిత్వం, నాటకాలు, కథలు లాంటి ఎన్నో సాహితీ స్వరూపాలను తనదైన శైలిలో చక్కగా స్పృశించారు. 'గబ్బిలం' 'పిరదౌసి' 'క్రీస్తుచరిత్ర' ప్రధానవమైన రచనలు.గబ్బిలంలో అణగారిన షెడ్యూల్డ్ కులాలు తమ దైనందిన జీవితంలో చవిచూస్తున్న అంటరానితనం, నిరుద్యోగం, ఆకలి, దారిద్ర్యం, దేవాలయ ప్రవేశ నిషేధం లాంటి వివక్షలను కళ్ళకు కట్టినట్లు తన భావచిత్రాలతో, విశేషణాలతో అద్భుతంగా అభివ్యక్తీకరించారు.

'వాని ఱెక్కల కష్టంబు లేనినాడు / సస్యరము పండి పులకింప సంశయించు / వాడు చెమ్మటలోడ్చి ప్రపంచమునకు / భోజనము బెట్టు వానికి భుక్తిలేదు' లాంటి పద్యం ఆకలి బాధ, దారిద్ర్యాన్ని వివరించగా...

"ఆలయంబున నీవు వ్రేలాడువేళ / శివుని చెవి నీకు గొంత చేరువుగ నుండు / మౌని ఖగరాజ్ఞ, పుజారి లేనివేళ / విన్నవింపుము నాదు జీవిత చరిత్ర'..... ఆలయ ప్రవేశ నిషేదాన్ని, కర్మసిద్ధాంత దుష్పరిణామాలను వివరిస్తుంది.

దేశంలోని వివిధ ప్రాంతాల చరిత్ర గొప్పదనం, వైభవాలను వివరిస్తూ గబ్బిలం కైలాసంలోని ఈశ్వరుని చెంతకు చేరుతున్నది.కవికోకిల సాహితీ సౌరభాన్ని ఆఘ్రాణించిన నాటి తెలుగు నేల ఆయనను వివిధ ప్రాంతాల్లో వివిధ రకాలుగా సన్మానించుకొన్నది.గుంటూరు పట్టణం గజారోహణంతో గండపెండేరం తొడిగింది. ప్రభుత్వం ఎంఎల్‌సి పదవిని కట్టబెట్టింది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఆంధ్ర విశ్వకళాపరిషత్ కళాప్రపూర్ణ బిరుదునిచ్చింది. భారత ప్రభుత్వం 1970 ల్లోనే ఆయనకు పద్మభూషణ్ అవార్డుతో ఘనంగా సత్కరించింది. ఇన్ని సత్కారాలు, ఘనసన్మానాలు పొందినా నరనరాల్లో జీర్ణించుకొన్న కులతత్వం, వర్ణ దురహంకారం ఆయనను తరచూ వెక్కిరిస్తూనే ఉండేది. సభా మర్యాదగా ఆయనను సన్మానించి సాదరంగా నమస్కరించిన వారే...నోటితో వెక్కిరించి నొసలు చిట్లించేవారు. అలా అవమానాలను ఎదుర్కొంటూనే జన్మతః వచ్చిన సాహితీ సౌరభాలను వెల్లడిస్తూ 1971బిజూలైబి24 న దివికేగారు జాషువా గారు.

**ఉషశ్రీ తాల్క**

## రాయికల్ మండలంలో పలు గ్రామాల్లో బతుకమ్మ చీరలు పంపిణీ



రాయికల్, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలో తాట్లవాయి, భూపతిపూర్, రామాజీపేట్ గ్రామాల్లో బతుకమ్మ చీరలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాల మేర కు ఎంపీపీసంధ్యారాణి, జెడ్పిటిసి అశ్విని జాదవ్ తో కలిసి పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఆడబిడ్డకు బతుకమ్మ పండుగ కానుకగా ప్రతి యేట చీరలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. జెడ్పిటిసి అశ్వినిజాదవ్ మాట్లాడుతూ తెలంగాణబతుకమ్మ పండుగ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలి కృషే నని తెలుపుతూ,అనునిత్యం ప్రజల్లో ఉంటూప్రతిసమస్య ను పరిష్కరిస్తూ,ఎందరో చీకటి జీవితాల్లో ఉచిత కంటి ఆపరేషన్లు చేసి, వెలుగులు నింపిన ప్రజా బంధు,ప్రజానాయకుడు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మన మండలానికి ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచులు రాగి సాగరిక శ్రీనివాస్, జక్కుల చంద్రశేఖర్,బెజ్జంకి రమాదేవి మోహన్, వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్, ఎంపీటీసీ ఆకుల మహేష్, ఉపసర్పంచులు హరీష్ రావు, ఆకుల మల్లేశం, నాయకులు ఎల్లల దేవేందర్, కంది రంజిత్, లక్ష్మీపతిరావు, కోల రాజు,రమేష్, గడ్డం రాజేశం,మహిపాల్ రెడ్డి, ఆయా గ్రామాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షంతో నీట మునిగిన కాలనీలలో పర్యటించిన డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



మేడిపల్లి, సెప్టెంబర్28 (ప్రజాపాలన ప్రతినిధి) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ మాభవానినాగర్ తో పాటు మిగతా కాలనీలలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షానికి జలమయమైన కాలనీలను డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ పర్యటించారు. నీట మునిగిన కాలనీలో పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ మున్సిపల్ ఏఈ వినిల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకలు



నవబుపేట్ మండల్. ప్రజా పాలన ప్రతినిధి అమ్మపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు ఈ సందర్భంగా ఆ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండుగను ఆ గ్రామం అమ్మ అక్కలు సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకు న్నారు కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు లలిత. అమృత. రాములమ్మ. బందెమ్మ. లక్ష్మమ్మ. పుష్ప. తదుపరి ఆడపడచులు అమ్మలకాలు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## విశ్వభారతి కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు: కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 28 సెప్టెంబర్ ప్రజాపాలన : చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయ కార్యక్ర మాలను కూడా నిర్వహి స్తున్నామని విశ్వభారతి కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విశ్వభారతి కళాశాలలో మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ వికారాబాద్ ఎంపీపీ కామిడీ చంద్రకళ ఆధ్వర్యంలో నానబెట్టిన బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో పూలను అందంగా పేర్చి నానబెట్టిన బతుకమ్మ నాలుగవ రోజు సందర్భంగా పురస్కరించుకొని విద్యార్థులు అధ్యాపక బృందం సంతోషంగా జరుపుకున్నారని వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పండుగ విశేషాల గురించి విద్యార్థులు తెలుసుకునే అవకాశం ఉందని గుర్తు చేశారు. తొమ్మిది రోజులలో జరిగే బతుకమ్మ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకుంటారని వివరించారు. గతంలో భూస్వాముల దుర్మార్గపు చర్యలను అడ్డుకునేందుకు బతుకు అమ్మ అనే నినాదంతో బతుకమ్మ పండుగను జరుపుకోవడం విశేషమని తెలిపారు. సమాజంలో మహిళలందరూ చాకచక్యంగా జీవన ప్రమాణాలను పెంచుకుంటూ ఆదర్శంగా నిలుస్తుండటం భారతీయ సంప్రదాయానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సత్యనారాయణ గౌడ్ బస్వరాజు, చైర్మన్ వెంకట్ రెడ్డి, కళాశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాల వేడుకలు



నవబుపేట్ మండల్ ,28 ప్రజా పాలన. ప్రతినిధి: నవాబుపేట్ మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో ఘనంగా పోచమ్మ బోనాలు పండగ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆడపడుచులు పాల్గొని అమ్మవారికి అభిషేకం అలంకరణ నిర్వచించారు . బోనాలు. ఎద్దుల బండ్లలో. ట్రాక్టర్లతో అమ్మవారి గుడి దగ్గరికి చేరుకొని చుట్టూ ఊరేగింపు చేశారు భక్తులు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా తన మొక్కులను తీర్చుకున్నారు అమ్మవారిని గ్రామాలలో ఎలాంటి రోగాలు రాకుండా పాడిపంటలు సమృద్ధిగా పండాలని పశువులను చల్లగా చూడాలని పోచమ్మ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సౌజన్య రఘు గుప్తా. మండలమార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చంద్ర నాయక్. ఉప సర్పంచ్ నరసింహ చారి. టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ బి రఘుగౌడ్. నందీశ్వర్. లంబ వెంకటయ్య లంబ కృష్ణయ్య. సత్యనారాయణ. కోట్ల గోపాల్. వడ్ల మహేష్ చారి. కుమ్మరి రవి బంటు లక్ష్మణ్. రాజు. శ్రీరామ్ కుమార్. మాజీ ఎంపిటిసి రమేష్. వడ్ల సీతారాములు. నాగప్ప. వడ్ల వెంకటయ్య. సత్యనారాయణ. ఆంజనేయులు. శ్రీరామ్ నరేష్. శ్రీరామ్ మహేష్. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య, ఆరోగ్య రంగానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా పాలన :ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నందు వంటగది భవనాన్ని మరియు రోగులకు ఉచిత భోజన పథకాన్ని ప్రారంభించిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు .ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు గారు మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం వైద్య , ఆరోగ్య రంగానికి కోట్లాది రూపాయలు నిధులను కేటాయించి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తుందని అన్నారు, మణుగూరు మండలంలోని వంద పడకల ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు, పినపాక నియోజకవర్గం ప్రజలకు ప్రభుత్వ వైద్యం తీసుకురావడంతో పాటు రాబోయే రోజులలో అదనంగా మరిన్ని ఆసుపత్రులు నిర్మాణం జరుపుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు, కరోనా విపత్కర సమయంలో వైద్యులు పారామెడికల్ సిబ్బంది అందించిన సేవలను మరవలేనివి అన్నారు, వైద్యరంగంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు కల్పించినందుకు గాను ప్రభుత్వం ఆధునిక యంత్ర పరికరాలను ఏర్పాటు చేస్తున్నది అన్నారు. తెలంగాణను దేశంలోనే అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం అని పేర్కొన్నారు .ఆరోగ్యవంతమైన తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ వైద్య రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ ప్రాధాన్యత కల్పిస్తున్నారని గుర్తు చేశారు. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులుగా తీర్చిదిద్దాలని కేసీఆర్ లక్ష్యమని ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు..

## గిరిజన, ఆదివాసీలకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించిన సత్యనారాయణ..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా పాలన ప్రతినిధి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామమైన కొత్త శ్రీరాంపురం కాలనీలో ఈరోజు మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు పాల్వంచ డిఎస్పి సత్యనారాయణ మరియు పాల్వంచ సీఐ నాగరాజు,బూర్గంపాడు ఎస్ఐ సంతోష్, ఆధ్వర్యంలో మొరంపల్లి పి హెచ్ సి డాక్టర్ స్పందన, మరియు వారి బృందం శ్రీరాంపురం కాలనీ లోని సుమారు 200 మంది ఆదివాసి గిరిజనులకు ఉచిత వైద్యం అందించి వారికి కావలసిన మందులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాల్వంచ డిఎస్పి సత్యనారాయణ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉంటూ వైద్యానికి ఇబ్బంది పడుతూ ఉంటారని మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని శ్రీరాంపురం కాలనీ ఆదివాసి, గిరిజన లందరూ హాజరై ఈ ఉచిత మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకున్నందుకు చాలా సంతోషం అన్నారు. అదేవిధంగా మీకు భద్రాద్రి జిల్లా పోలీస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని విద్య ,వైద్యం, నీటి సరఫరా అన్ని రంగాల్లో మీకు సహాయం చేయడానికి భద్రాద్రి పోలీస్ ముందు ఉంటుందని హామీ ఇచ్చినారు. అదేవిధంగా యువత చెడు మార్గంలో నడవదని ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చి మిమ్మల్ని ఇబ్బంది పెట్టినట్టయితే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సూచన ఇచ్చినారు. ఈ సందర్భంగా శ్రీరాంపురం ఆదివాసీ గిరిజనలందరూ ఇంత మారుమూల ప్రాంతంలో ఇంత పెద్ద ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసినటువంటి జిల్లా పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామకృష్ణ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## క్రియాశీల రాజకీయాలకు దూరం కానున్న పల్లపోతు ప్రసాదరావుసేవా కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టేందుకు రాజకీయాలను వీడనున్న ప్రసాదరావు



మధిర సెప్టెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి మధిర సేవా సమితి అధ్యక్షులు రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం కన్వీనర్ పల్లబోతు ప్రసాదరావు క్రియాశీలక రాజకీయాలకు గుడ్ బై చెప్పనున్నారు. ప్రస్తుతం ఆయన అధికార టీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం కన్వీనర్ గా మధిర సేవా సమితి అధ్యక్షులుగా అనేక సంవత్సరాలుగా మధిరలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమాలకు అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించాల్సిన అవసరం ఉంది. పల్లపోతు ప్రసాదరావు అధికార పార్టీలో ఉండి మధిర సేవా సమితి కార్యక్రమాలకు ప్రతిపక్ష నాయకులను పిలిచినప్పుడు అధికార పార్టీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో పల్లపోతు ప్రసాద రావు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయనున్నారు. మధిర ఆర్యవైశ్య ల్లో పల్లపోతు ప్రసాదరావు కీలకమైన వ్యక్తి. టిడిపిలో జిల్లా వాణిజ్య సంఘం అధ్యక్షులుగా, కాంగ్రెస్, టిఆర్ఎస్ లో పట్టణ నాయకులుగా ఉంటూ ఆయా పార్టీలు బలోపేతం కోసం కృషి చేశారు. కరోనా సమయంలో పట్టణంలో పేదలందరికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు, చిరువ్యాపారులకు రుణాలు గొడుగులు, మాస్కులు, అందించారు. మధిరలో పల్లపోతు ప్రసాదరావు చేసిన అనేక సేవా కార్యక్రమాలను గుర్తించిన ఉమ్మడి రాష్ట్రంలోని పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు అనేక పురస్కారాలను పల్లపోతు ప్రసాద రావు అందుకున్నారు.

## వన్యప్రాణులను రక్షించడమే లక్ష్యం

### జిల్లా అటవీ శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 28 సెప్టెంబర్ ప్రజాపాలన : వికారాబాద్ లోని అనంతగిరి ఫారెస్టులో వన్యప్రాణుల రక్షణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా అటవీశాఖ అధికారి ప్రజాపాలన బ్యూరో రిపోర్టర్ తో మాట్లాడుతూ అనంతగిరి అటవీ ప్రాంతం విస్తీర్ణం ఎక్కువగా ఉన్నదని తెలిపారు. వన్నె మృగాలను రక్షించుటకు అటవీ ప్రాంతం చుట్టూ కంచె వేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అటవీ ప్రాంతము చుట్టూ కంచె పూర్తిగా లేనందువలన జింకలు కుక్కల దాడిలో మృతి చెందుతున్నాయని,వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.కుక్కలు అనంతగిరిలో స్వైరవిహారం చేస్తున్నాయని వాటిని నివారియించేందుకు మున్సిపల్ కమిషనర్ కు పలు మార్లు పిర్యాదు చేసిన లాభం లేకుండా పోయిందని,కుక్కల దాడిలో మృతి చెందుతునట్లు సూచించారు.అనంతగిరి ఫారెస్ట్ దగ్గరలో ఉన్న రిసార్ట్ లో డీజే లు పెట్టారాదని,భారీ శబ్దాలు వల్ల వన్యప్రాణులు అడవిని వదిలి రోడ్ల పైకి వస్తున్నట్లు తెలుస్తుందని,డిజే లు పెట్టకుండా చర్యలు తీసుకుంటామన్నారు.అనంతగిరి చుట్టూ మొత్తం మూళ్ళ కంచె పూర్తి అయితే జీవులకు రక్షణ ఉంటుందని అన్నారు.శని,ఆదివారాల్లో పెట్రోలింగ్ పెంచి,అసాంఘిక కార్యక్రమలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతగిరి ఫారెస్ట్ ఏరియాలో వాహనదారులు నిదానంగా వాహనాలను నడపాలని కోరారు.

## వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదే



మధిర సెప్టెంబర్ 28 ప్రజాపాలన ప్రతిని ధి వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని సర్పంచ్ బంగారమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మహాదేవపురం గ్రామపంచాయతీలో గ్రామ అంగన్వాడీ కేంద్రాలు ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం సందర్భంగా వయోవృద్ధుల సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూడాల్సిన బాధ్యత పిల్లలపై ఉన్నదన్నారు. పిల్లలు కూడా తల్లిదండ్రుల భారం అని కాకుండా బాధ్యత తీసుకోవాలన్నారు. వృధ్యాప్యంలో ఏమైన సమస్యలు ఉంటే వృద్ధులు టోల్ ప్రీ నెంబర్ 14567 కి ఫోన్ చేస్తే సంబంధిత అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు హరిబండి ఉష, సోమా కమల ఏఎన్ఎం విజయకుమారి, ఆశ రాహేలు గ్రామ కార్యదర్శి సురేష్, రాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పేదల పెద్దకొడుకు కేసీఆర్



చేవెళ్ల, సెప్టెంబర్ 28 ( ప్రజా పాలన) :రాష్ట్రంలో ప్రతి.. పేదకుటుంబానికి సీఎం కేసీఆర్ పెద్దకొడుకు వలె వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, పింఛన్లు,తెలంగాణ ఆడపడుచులకు ఒక అన్న వలె బతుకమ్మ పండుగలో భాగంగా చీరలను కానుకగా ఇస్తూ, పేదింటి మహిళల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి పథకాన్ని, షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేస్తూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.చేవెళ్ల మండల పరిధిలోని రేగడి ఘనపూర్ గ్రామంలో కోల్డ్ స్టోరేజ్ ని ప్రారంభించారు అలాగే చేవెళ్ల, రేగడిగానాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆసరా పింఛన్ కార్డులు, బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు ఆసరా పింఛన్ కార్డులను,మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది.

## డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులపై కళా ప్రదర్శనలు..: హాజరైన గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత..



తల్లాడ, సెప్టెంబర్ 28 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో డెంగ్యూ, చికెన్ గున్యా తదితర సీజనల్ వ్యాధులపై బుధవారం కళాకారులు అవగాహన కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కళాజాత ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత హాజరై కళాజాతాను వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇళ్లలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపి, ఏఎన్ఎం పద్మావతి, కళాజాత సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## టిఆర్ నగర్ లో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు...: మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి



జగిత్యాల, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): టిఆర్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారిని మంగళవారం దర్శించుకొని కుంకుమ పూజ లో పాల్గొని ప్రత్యేక పూజలు మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి ప్రవీణ్ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్ పాషా, వొద్ది శ్రీలత, భవాని దీక్ష పరులు, నాయకులు వొద్ది రామ్మోహన్, గుండా రాజు, చింటూ గౌడ్, చింతల శ్రీను, రంజిత్, శేఖర్ వార్డ్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తుతో మరణించిన స్నేహితుని కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం



రాయికల్, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన కోరుకొండ రాజు (24) అనే యువకుడు గత కొన్ని రోజుల క్రితం (వినాయక నిమజ్జనం సందర్భంగా) విద్యుత్ షాక్ తో మరణించాడు.ఆ కుటుంబానికి ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకున్న, అతని తో చదువుకున్న మిత్రులు 1,11,900/- రూ:లు (పదవ తరగతి బ్యాచ్ 50 వేల100/-, ఇంటర్ బ్యాచ్ 41800/-, డిగ్రీ బ్యాచ్ 14000/-, శివసేన యూత్ రేచపల్లి 6000/- రూ:లు)ఆర్థిక సాయం చేశారు. ఆ కుటుంబానికి ఉన్న ఒకగానొక్క కొడుకును కోల్పోయినందుకు మిత్రుని తల్లిదండ్రులకు ఎంత కష్టం వచ్చినా మేమంతా అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీంపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బందయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |


## ప్రధాన ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణములో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఎమ్మెల్యే డా.సంజయ్ సందర్శించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో డయాలసిస్ రూం నీ పరిశీలించగా రూం లో ఏసి లు పనిచేయక పోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు, అనంతరం సిటీ స్కాన్ రూం ను, అప్తమాలజి రూం లను పరిశీలించారు. పట్టణం లో మాతా శిశువుల కోసం మరియు జనరల్ ఆసుపత్రి ఏర్పాటు ద్వారా ప్రజలకు, రోగులకు చాలా సౌలభ్యం ఏర్పడ్డది అని అన్నారు. ఆసుపత్రిలో కంటి వైద్యులు 4 గురు ఉన్నారు అని శస్త్ర చికిత్సలు మాత్రం చేయటం లేదని చికిత్సలు కుడా చేయాలని, ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, అవసరమైన సదుపాయాల సంబంధిత వైద్యులు పరిశీలించి తన దృష్టి కి తీసుకురావాలని, ఏర్పాటుకు కృషి చేస్తానని, కొన్ని పరికరాలు వృధాగా ఉండడం వల్ల పనికిరాకుండా పోయాయని అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి పైన కంటి వైద్యానికి రూం మరమ్మత్తు నిమిత్తం ఎమ్మెల్యే నిధుల నుండి నిదులు కేటాయిస్తానని అన్నారు. ఎమ్మెల్యే వెంట సుపెరిండెంట్ డా. రాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టుసతీష్, నాయకులు పరశురామ్ గౌడ్, భోగ ప్రవీణ్, దాసరిప్రవీణ్, రామ్మోహన్ రావు, ఎఈ రాజ మల్లయ్య, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పీజీ ఎంట్రెన్స్-2022 అత్యున్నత ర్యాంకులు

### విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ డా. వై సత్యనారాయణ



జగిత్యాల, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): పీజీ ఎంట్రన్స్-2022, బి.ఎడ్ ఎంట్రన్స్ లలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై సత్యనారాయణ అభినందించారు. జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టులలో మంచి ర్యాంకులు సాధించిన స్ఫూర్తి 27వ ర్యాంకు, కావ్య 123 వ ర్యాంకు, నవ్య, గౌతమి, రాజశ్రీ, లిఖిత తదితర విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందించారు. వివిధ సబ్జెక్టుల్లో ఉచిత ఆన్లైన్ కోచింగ్ ఇవ్వడం విద్యార్థులను ఉన్నత విద్యలో అందించడానికి తోడ్పడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. జంతు శాస్త్రము, వృక్ష శాస్త్రము, రాజనీతి శాస్త్రం, రసాయన శాస్త్రము, భౌతిక శాస్త్రము. ఎకనామిక్స్, కామర్స్ , గణిత శాస్త్రము, తెలుగు, ఆంగ్లము, ఉర్దూ వివిధ సబ్జెక్టుల అత్యున్నత ర్యాంకును సాధించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ డా. మసురూర్ సుల్తానా, స్టార్ క్లబ్ సెక్రటరీ డా. ఎం సత్య ప్రకాష్, వాణిజ్యశాస్త్రం విభాగాధిపతి ఎం శ్రీనివాస్ రెడ్డి, జంతుశాస్త్ర విభాగాధిపతి డా. ఏ జ్యోతి లక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డా. హరి జ్యోతికౌరు, డా. కే కిరణ్ మై, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి డా. పడాల తిరుపతి డా. జి చంద్రయ్య, అకాడమికోఆర్డినేటర్ శంకరయ్య, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ స్వరూప రాణి, జిజ్ఞాస కోఆర్డినేటర్ జి మానస, రాపర్తి శ్రీనివాస్, నవీన్, గొల్లపల్లి తిరుపతి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు పుట్టింటి సారే బతుకమ్మ చీర: 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి



కోరుట్ల, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి ):ఆడపడుచులకు పుట్టింటి సారే బతుకమ్మ చీర అని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి తెలిపారు .బుధవారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఆడపడుచులకు బతుకమ్మ పండుగ సందర్భంగా పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీర ల పంపిణీ కార్యక్రమం 16వ వార్డులో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ సూచనలతో వార్డులో బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వార్డులోని ఆడపడుచులు ఈ బతుకమ్మ చీరలను తీసుకొని బతుకమ్మ ఆటపాటలు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందిస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటికి ఒకటి రెండు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలు మర్చిపోరని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆర్ పి పావని, మున్సిపల్ అధికారి సోహెల్, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిట్యాల కర్నాకర్, సామర్ల వేణుగోపాల్, టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు బలిజ శివప్రసాద్ ,నాయకులు గంగ నరసయ్య, లింగయ్య, చిన్నయ్య, సత్తయ్య, రాజేష్, శేఖర్ భాగ్య, నర్సు, లక్ష్మి, వార్డులోని ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పురపాలక సమావేశ మందిరంలో కౌన్సిల్ మీటింగ్



కోరుట్ల, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల పురపాలక సమావేశ మందిరంలో కౌన్సిల్ మీటింగ్ బుదవారం రోజున జరిగింది. కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సమావేశంలో 24 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతరం చైర్పర్సన్ అన్నం లావణ్య మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీ కి జాతీయ స్థాయిలో రెండు అవార్డులు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే విద్య సాగర్ రావు కి,వైస్ చైర్మన్, కమిషనర్ కి, కౌన్సిలర్లకు, పారిశుద్ధ్య కార్మికులకు మరియు పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వార్డ్ కౌన్సిలర్లు కూడా కోరుట్ల మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తూ ఇంకా ఎన్నో మరెన్నో అవార్డులు పొందడానికి కృషి చేయాలని కోరారు.మీటింగ్ అనంతరం పారిశుద్య కార్మికులకు పాత బకాయిలు అందించినందుకు పారిశుధ్య కార్మికులు ఎమ్మెల్యేని, చైర్ పర్సన్ ని గజమాలతో సన్మానం చేశారు. కోరుట్ల మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందడుగు వేయడానికి కృషి చేసిన పరిశుద్య కార్మికులను ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు సన్మానించి అభినందించినారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు , చైర్ పర్సన్ అన్నం లావణ్య , వైస్ చైర్మన్ గద్దమిది పవన్, మున్సిపల్ కమిషనర్ అయాజ్, డి యై.ఈఈ అభినయ్, ఏ.సి.పి. వి.బి శ్రీనివాసరావు, ఏఈ లక్ష్మి , మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్, టిపిఎస్ రమ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ గజనంద్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, మరియు కౌన్సిల్ సభ్యులు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ పేరు వింటే యువకుల రక్తం ఉపొంగిపోతుంది




చేవెళ్ళ సెప్టెంబర్ 28: (ప్రజాపాలన): చేవెళ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 115వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అరుణ్ కుమార్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం కోసం, 23 సంవత్సరాల అతిచిన్న వయస్సులో ఉరికంబాన్ని ముద్దాడిన వ్యక్తి భగత్ సింగ్ అన్నారు.అయన దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాన్ని అర్పించాడు,భగత్ సింగ్ మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని నమ్మి పేద ప్రజల కోసం నా భారతదేశానికి బ్రిటిష్ వారి నుంచి విముక్తి కలగాలని ఆకాంక్షించి పెద్ద ఎత్తున స్వాతంత్ర పోరాటాన్ని నిర్వహించాడు. ఈ దేశంలో పేద ప్రజలకు విద్యా వైద్యం ఉచితంగా లభించాలని భగత్ సింగ్ కలలు కన్నాడు కానీ నేటి మన పాలకులు వారి త్యాగాలకు విలువలు లేకుండా పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ విద్యా వైద్యాలతో వ్యాపారం చేస్తూ పేదవారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్న

## చీరలు పంపిణీ చేసిన ఎంపీపీ, జడ్పీటీసీ



తల్లాడ, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన న్యూస్): మండలంలోని మిట్టపల్లిలో బుధవారం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, ఎంపీటీసీ కోపెల కనకయ్య, సొసైటీ వైస్ చైర్మన్ తూము వీరభద్రరావు పంచాయతీ సెక్రెటరీ, వార్డు మెంబర్లు, తూము పుష్పావతి పాల్గొన్నారు..

## కొల్లూరు మండలం విషయంలో లేనిపోని వ్యాఖ్యలు చేస్తే బాగుండదు

### టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు



నవాబ్ పేట ప్రజా పాలన ప్రతినిధి.28. మేజర్ గ్రామ పంచాయతీ అయిన కొల్లూరు గ్రామాన్ని మండలం చేసేందుకు టీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదని టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మానేమోని. నర్సింహులు ఈ సందర్భంగా మాట్లాడుతూ .కాంగ్రేస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం తగదు అని అన్నారు.మండలం కావాలి అంటే చుట్టుపక్కల ఉన్న యంపీటీసీలు తీర్మానం చేయాలని అందుకు సిద్ధంగా లేరు అని అన్నారు. కొల్లూరు మండలం విషయంలో ఆగిపోయింది అని అన్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాని లో జెడ్పిటిసి రవీందర్ రెడ్డి. ఎంపీపీ. అనంతయ్య. టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్. అసోసియేషన్ మెంబర్ తాపేర్. తదుపరి టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగు గుట్ట శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



మేడిపల్లి, సెప్టెంబర్28 (ప్రజాపాలన ప్రతినిధి):దసరా నవరాత్రి ఉత్సవాలను పరిష్కరించుకొని వెలుగు గుట్ట శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయంలోభక్తుల కోర్కెలు తీర్చే ఆ జగన్మాత శ్రీ దుర్గాపరమేశ్వరి అమ్మవారికి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు విశేషంగా దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం అమ్మవారికి విశేషముగా పంచామృత అభిషేకము, శ్రీ సూక్త దుర్గా సూక్త, రుద్ర పారాయణ సహితముగా విశేషంగా అభిషేకము, సువాసినిలచే కుంకుమార్చన,తీర్థ ప్రసాద వితరణ అత్యంత వైభవంగా నిర్వహిస్తారు . తదనంతరం చండీ హోమము ,మహా మంగళహారతి తీర్థప్రసాద వితరణ దాతలచే అన్నప్రసాద వితరణ అత్యంత భక్తి శ్రద్ధలతో పండుగగా జరిగింది. సాయంత్రం ప్రదోష అర్చనలో భాగంగా శ్రీచక్రానికి కుంకుమార్చన జరిగింది. తదనంతరం ఊంజల్ సేవ మరియు తీర్థప్రసాద వితరణ జరిగినాయి. ఈ కార్యక్రమంలో ఈవో రమాదేవి, గుమ్మడెల్లి విజయ్ కుమార్, గొరిగే మల్లేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## ఇష్యూ పాతపడ్డదట



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ చైర్మన్**

అయితే అందరు కలిసి రాలేదు. హాస్టల్ నిర్వహణలో, రికార్డులు రాయడంలో లోపాలు ఎలాగూ ఉంటాయని వారికి తెలుసు. అందువల్ల పోటా పోటీగా ఎదురు తిరిగితే చాలా కష్టమని భావించారు. ఎవరికి వారు స్వంత ప్రయత్నాలు చేసి కొన్ని ఇంక్రిమెంట్ల కోతతో ఐదు నెలల్లోనే ఉద్యోగాలకు ఎక్కారు.

నాకు ఆ పద్ధతి నచ్చలేదు. దాంతో వారందరు ఉద్యోగంలోకి ఎక్కిన తర్వాత నా ప్రయత్నం ఒంటరిగా తీవ్రతరం చేశాను. ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు, డిప్యూటీ తాహసిల్‌దార్ జనార్ధన్‌రావుగారిని మళ్లీ మళ్లీ కలిశాను. ఆయన ఇంతకుముందే కలెక్టర్‌ను కలిసి ఉన్నారు.

***ఓడ మల్లయ్య బోడి మల్లయ్య:***

సిరిసిల్లలో విమోచన గ్రూపు తరఫున పోటీ చేసిన చలపతిరావు, ఆనాటి నాయకుడు కూర రాజన్న, విద్యార్థి నాయకుడు మురళీధర్‌రాజు తమ పనులపై వెళ్లిపోయారు. నాకు వాళ్లు దొరకడం కష్టమైంది. వేసవి సెలవులు అయిపోయాయి. జూన్, జులైలు నడుస్తున్నాయి. ఒకవైపు కరీంనగర్ జిల్లా అంతటా విద్యార్థులు, యువకులు ఉద్యమిస్తున్నారు. గ్రామాల్లో రైతుకూలీ సంఘాలు ఏర్పడుతున్నాయి. పిడిఎస్‌యు, ఆర్ఎస్‌యు విద్యార్థి సంఘాలు పోటాపోటీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఒక ఉత్తేజపూరితమైన వాతావరణం కొనసాగుతున్నది.

మరోవైపు నా సస్పెన్షన్‌ను ఆసరా చేసుకొని ఉద్యమం చేస్తానన్న కూర రాజన్నను, మురళీధర్‌రాజును కలిశాను. ఉద్యమం ఏమైంది? ఎప్పుడు చేస్తారు? అని నిలదీశాను.

"ఇష్యూ పాత పడింది కదా!" అన్నారు.

నాకు ఒక్కసారిగా పట్టరాని కోపం, ఆవేశం వచ్చింది.

"నేను ఇంకా ఉద్యోగంలో సస్పెన్షనలోనే ఉన్నాను. నా ఉద్యోగం కోసం హాస్టల్ విద్యార్థులతో ఉద్యమం చేస్తానన్నారు. నేను ఉద్యోగంలోకి ఎక్కకుండా ఇష్యూ పాతపడ్డట్టు ఎలా అవుతుంది? నేను ఉద్యోగంలోకి ఎక్కితేనే ఇష్యూ పాతపడ్డట్టు!. ఇష్యూ పరిష్కరించబడ్డట్టు!" అంటూ నిలదీశాను. తీవ్రంగా వాదోపవాదాలు అయ్యాయి.

"కష్టాలు తెచ్చిపెట్టి, కష్టాల్లో ముంచి తప్పించుకోవడం పలాయనవాదం అవుతుంది" అని హెచ్చరించాను.

నేను వార్డెన్‌ల సంఘాన్ని నడిపిస్తుంటే, దాన్ని ఆసరా చేసుకొని వాళ్లు కరీంనగర్ జిల్లా అంతటా హాస్టళ్లలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘాలను నిర్మాణం చేసుకుంటూ, పట్టు సాధించారు. కానీ, నా విషయానికి వచ్చేసరికి పలాయనవాదంతో ఇష్యూ పాతపడిందని మాట్లాడుతున్నారు. చాలా బాధ కలిగింది.

***ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయుల మద్దతు, చైతన్యం:***

ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మిక సంఘాల నాయకుల అనుభవాలు, చైతన్యం మహోన్నతమైనవి. చరిత్ర పరిణామం నుండి అందిన గుణపాఠాలను తీసుకొని ముందుకు సాగుతుంటారు.

అవేవీ తెలియకుండా వారికన్నా ఎంతో తెలిసినట్టు, ప్రపంచం గురించి, కోట్లాది ప్రజల గురించి అన్నీ తెలిసినట్టు ఫోజు కొట్టి అనుభవ రాహిత్యంతో ఉద్యమకారులు సలహాలు ఇవ్వడం, దేనికి? ప్రజల జీవితాలతో ఆడుకోవడం దేనికి? తమకు లేని అనుభవాలను ఉన్నట్టు సలహాలు ఇవ్వడం, ఉద్యమాలు నడపడం వల్ల ప్రజలు ఎంతగానో నష్టపోయారు. అది లెక్కలకు అందదు. నిర్బంధాలు మాత్రమే చరిత్ర కాదు. జీవితంలో వచ్చే మార్పులు, కుటుంబ సంబంధాల్లో, చుట్టూత సమాజంలో వారు ఎదుర్కొనే అవమానాలు, కష్టాలు, వెలివేత, వాటిని తప్పించుకోవడానికి పారిపోవడం, వలసపోవడం వంటివి ఈ దేశ చరిత్రలో ఇంకా రికార్డే కాలేదు. అరబ్ దేశాలకు లక్షలాదిమంది వలస పోవడం ఉద్యమకారుల సూచనలు, కార్యక్రమాలు, అనుభవ రాహిత్యం వల్ల ప్రజలు ఎదుర్కొన్న కష్టాలనుండి జీవితాన్ని వెతుక్కుంటూ వెళ్లిన క్రమానికి ఒక ప్రత్యక్ష సాక్ష్యం. లక్షలాది మంది ప్రజలు పల్లెలు వదిలి ఎక్కడెక్కడికో వెళ్లి అనామకంగా పేర్లు మార్చుకొని బతకాల్సి వచ్చింది. నా గతి కూడా అలాగే జరిగి ఉండేది. కానీ టీచర్ల సంఘాలున్నాయి. ఎన్జీవోల సంఘాలున్నాయి. వారి చైతన్యం ఉంది. వారి మద్దతుంది.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

# ఎర్రవల్లి గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ

**సర్పంచ్ మల్లమ్మ హనుమంతు**



వికారాబాద్ బ్యూరో 28 సెప్టెంబర్ ప్రజా పాలన : బతుకమ్మ దసరా ఉత్సవాలను నూతన వస్త్రాలను ధరించి సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ మల్లమ్మ హనుమంత్ ఆకాంక్షించారు. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో బతుకమ్మ చీరలను వికారాబాద్ మండల ఉపాధ్యక్షుడు గఫార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు గఫార్ మాట్లాడుతూ అప్పట్లో భూస్వాములు మహిళలను ఆడపిల్లలను చిత్రహింసలకు గురి చేసే వారని స్పష్టం చేశారు. మహిళలు ఆడపిల్లలు కష్టాల కడలిని పోరాడి ఎదిరించి బతుకు అనే కారణంతో బతుకమ్మ ఉత్సవాన్ని జరుపుకునే వారని గుర్తు చేశారు. ఆనాటి నుండి నేటి వరకు బతుకమ్మ ఉత్సవాలను ప్రతి గ్రామంలో మహిళలందరూ సంతోషంగా జరుపుకుంటున్నారు. మొదటి రోజు ఎంగిలిపూలు బతుకమ్మ రెండవ రోజు అటుకుల బతుకమ్మ మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ నాల్గవ రోజు నాన బియ్యం బతుకమ్మ ఐదవ రోజు అట్ల బతుకమ్మ ఆరవ రోజు అలిగిన బతుకమ్మ ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ ఎనిమిదవ రోజు వెన్న ముద్దల బతుకమ్మ తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మలుగా తొమ్మిది రోజులు జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ బీసీ అధ్యక్షుడు నర్సింలు ఏఎన్ఎం టీచర్ సువర్ణ గ్రామస్తులు భీమయ్య ఎల్లయ్య అంజయ్య డీలర్ అశోక్ రవీందర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉరికంబాన్ని ముద్దాడిన నిప్పు కణిక

## ధైర్యానికి ప్రతీక దేశభక్తికి ప్రతిరూపం భగత్ సింగ్

## బిజెఆర్ కళశాల ప్రిన్సిపాల్ నర్సింగరావు



చేవెళ్ల సెప్టెంబర్ 28:( ప్రజా పాలన): చేవెళ్ల మండల కేంద్రంలో బాబు జగ్జీవన్రావ్ పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నర్సింగ్ రావు మాట్లాడుతూ పరాయి పాలన నుండి భరతమాత సంకెళ్లు తెంచడానికి ప్రాణాలనుసైతం అర్పించడానికి వెనుతిరగని యువకుడు భాగతసింగ్, 23 ఎల్లకే ఉరికంబానీ ముద్దడిన స్వాతంత్ర సమరయోధుడు,నిప్పుకానిక జీవితాన్ని ప్రేమిస్తాం మరణాన్ని ప్రేమిస్తాం ఎర్ర పూల వనం లో పూలై పుస్తాం, ఉరి కంబానికి ఎగతాళి చేస్తాం, నిప్పు రవ్వల మీద నిదురిస్తాం, అని నినాదిస్తూ ప్రాణాలు అర్పించిన, వీర యోధుడు, ధైర్యానికి ప్రతీక,దేశభక్తికి ప్రతిరూపం, వీర్తవానికి స్పూర్తి ప్రదాత, నా జీవితం దేశానికి అంకితం అంటూ ఉరితాడును, ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అంటూ కొనియాడారు. ఈయన జీవితం దేశ యువతకు ఎంతో ఆదర్శం భగత్ సింగ్ పేరు వింటేనే యువకుల్లో రక్తం మరుగుతోంది,అని .విద్యార్థి దశ నుంచే దేశభక్తిని పెంపొందించుకోవాలని అయన. సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం కుమార్, భిక్షపతి మహేష్ లక్ష్మి ప్రమీల గార్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్



మేడిపల్లి, సెప్టెంబర్28 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్లోని హెచ్ఎంటి నగర్లో దళిత బంధు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన చిలకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దళితులలో అభ్యున్నతి కొరకు కృషి చేయాలని గొప్ప సంకల్పంతో, దళితులు కూడా సగర్వంగా సమాజంలో తలెత్తుకొని తిరిగే విధంగా దళిత బంధు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో దళితులు తమ కాళ్ళపై తాము నిలబడుతూ మరో పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థితిలో చూడాలని కెసిఆర్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకా నగర్ డివిజన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , కొండల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జగన్, మాస శేఖర్, బాలు, శ్యామ్, మహిళా అధ్యక్షురాలు సుభద్ర, సరిత ఆండాలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ల బిఎల్ఓ డ్యూటీ సమస్యలపై ఆర్డిఓకి వినతిపత్రం అందజేత



చేవెళ్ళ సెప్టెంబర్ 28: (ప్రజా పాలన): చేవెళ్ల మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో ఏవో గారికి వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా సిఐటియు చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు పని భారంతో అనేక ఇబ్బందులు పడుతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిఎల్ఓ డ్యూటీ వారితో చేయించడం వారికి పని ఒత్తిడి పెంచడమేనని అన్నారు. అంగన్వాడి టీచర్లకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదు ఈఎస్ఐ పిఎఫ్ లేదు బీమా సౌకర్యం లేదు అంగన్వాడి టీచర్లు పని భారం భరించలేక అనారోగ్యానికి గురై చనిపోయిన ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా రావడం లేదు కానీ ప్రభుత్వం వారితో అనేక పనులు చేయించుకుంటుంది దీనిని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వ్యతిరేకిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బేగరి అరుణ్ కుమార్ ఎర్రవల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు

## దేవి శరన్నవరాత్రుల ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ నల్ల పోచమ్మ ఆలయంలో పోగుల దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భీష్మ గౌడ్, టీపీసీసీ మెంబర్ వినోద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రామంతాపుర్ డివిజన్లోని మహంకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న వేడుకలో ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఆలయ కమిటీ సభ్యులు రాగిడి లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ శెట్టి, సంజయ్ జెన్, ఎస్సీ సెల్ చైర్మన్ ఉప్పల్ హెచ్ ఆర్ మోహన్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వంజరి సంతోష్, ఎయిమ్స్ చేర్మెన్ షబ్బీర్, రమేష్ నాయక్, కిషన్ నాయక్, సాయిబాబా, కరిపేమల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## దినదిన అభివృద్ధి చెందుతున్న సమ్మక్క, సారలమ్మ దేవాలయం



తల్లాడ, సెప్టెంబర్ 28 (ప్రజా పాలన న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ నుండి భక్తులు పలు వాహనాల్లో తరలివచ్చి సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లాడ మండలంలోని అంజనాపురం గ్రామ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన సమ్మక్క, సారలమ్మ దేవాలయాలు ఉన్నాయి. బుధవారం భక్తులు ఈ ఆలయానికి అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవార్లకు పట్టు చీర, సార్లను సమర్పించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భూక్యా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచే కాక ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా భక్తులు రావడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి దయవల్ల ఆలయాన్ని ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## రెండో రోజున ఈడికి హాజరైన ఎమ్మెల్యే మంచిరెడ్డి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 28 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మూడుసార్లు ఎమ్మెల్యే గెలిచి అభివృద్ధిని గాలికి వదిలేసిన ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి అనేక అక్రమ సంపాదన సంపాదించుకొని నేడు ఈడి ముందు హాజరు కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇబ్రహీంపట్నం ప్రజలకు చెడ్డపేరుగా భావించిని నిజాయితీని నిరూపించుకోవాలని ఎమ్మెల్యే పదవికి నైతికంగా బాధ్యత వహించి రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ డిమాండ్ ఆయన విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాల నుండి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా మీరు ఉండి అనేక అక్రమ సంపాదనకే ఎక్కువ సమయం కేటాయించి. ప్రజల యొక్క సంక్షేమ నీ పూర్తిగా మార్చారు దీనికి నిదర్శనమే ఈడి ముందు హాజరు కావలసిన పరిస్థితి ఏర్పడిందని అని జలముని రవీందర్ తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందు బాట్లో ఉన్నాయని గొప్పలు చెప్పిన ఎమ్మెల్యే ఈరోజు ఏమయింది మాన విలువలకు దెబ్బతీసిన ప్రజల దూరమైన ఎమ్మెల్యేఇప్పటికైనా రాజీనామా చేస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.

## చిరు పండ్ల వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసుల జులుం

**బాధిత పండ్ల వ్యాపారులు సోహెల్, ఉమర్**



వికారాబాద్ బ్యూరో 28 సెప్టెంబర్ ప్రజా పాలన : రెక్కాడితేగాని డొక్కనిండని చిరు పండ్ల వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసులు జులుం చేస్తున్నారని బాధిత పండ్ల వ్యాపారులు సోహెల్, ఉమర్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని బీజెఆర్ చౌరస్తాలో మంగళవారం రాత్రి తోపుడుబండ్ల పండ్ల చిరు వ్యాపారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూటు కాళ్లతో తన్ని చెంపలపై బాదుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కుటుంబాన్ని పోషించుకొనుటకు అప్పులు తెచ్చి తోపుడుబండ్లపై పండ్ల వ్యాపారం చేస్తున్నామని విక్రయదారులు అన్నారు. తోపుడు పండ్ల బండి దగ్గర రోజంతా నిలబడి పండ్లు విక్రయిస్తే సుమారుగా మూడు నాలుగు వందల రూపాయలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తోపుడుబండ్లపై పండ్ల వ్యాపార చేసుకునే వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసులు దౌర్జన్యంగా దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ కు వ్యతిరేకంగా తోపుడుబండ్లు పెట్టి పండ్లు విక్రయిస్తున్నారని ట్రాఫిక్ పోలీసులు బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. డబ్బులు ఇవ్వకపోతే చలాన్లు రాసి పోలీస్ స్టేషన్కు పిలిపించుకొని చితకబాదుతున్నారని ఆరోపించారు. ట్రాఫిక్ పోలీసులు పండ్ల వ్యాపారులను పోలీస్ స్టేషన్ కు పిలుపించుకొని సెల్ ఫోన్లు లాక్కొని బూతు మాటలు మాట్లాడుతున్నారని చెప్పారు. ఎందుకు పోలీస్ స్టేషన్కు పిలిపించారని పండ్ల వ్యాపారులు ప్రశ్నిస్తే బట్టలు ఊడదీసి కొడతామని బెదిరిస్తున్నారు. మేము ఏ దొంగతనము, దోపిడీ చేయడం లేదు. కానీ మమ్మల్ని గొడ్డును బాదినట్లు బాదుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## అన్నప్రాశన వేడుకకు హాజరైన జడ్పీటీసీ దిరిశాల ప్రమీల



తల్లాడ, సెప్టెంబర్ 28 (ప్రజా పాలన న్యూస్): మండల పరిధిలో రామచంద్రపురం గ్రామంలో సత్తెనపల్లి భాస్కర రావు, ఉమారాణి దంపతుల కుమార్తె సిరి చందనకు అన్నప్రాశ్నవేడుక రామచంద్రపురంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ దిరిశాల ప్రమీల, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, ఆత్మ డైరెక్టర్ కేతినేని చలపతిరావు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసూరావు, మువ్వ మురళీధర్రావు ఉన్నారు.

## మహేశ్ బాబు తల్లి ఇందిరా దేవి కన్నుమూత



టాలీవుడ్ లో మరో విషాదం చోటు చేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ఎన్టీఆర్.. ఏఎన్నార్ తర్వాత మరెవరికీ రాని 'సూపర్ స్టార్' ఖ్యాతిని గడించిన ఘట్టమనేని క్రిష్ణ సతీమణి.. మహేశ్ బాబు అమ్మ ఇందిరా దేవి బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు. గడిచిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమె హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.క్రిష్ణ.. ఇందిరాదేవిలకు ఐదుగురు సంతానం. కొడుకు రమేశ్ బాబు.. మహేశ్ బాబుతో పాటు కుమార్తెలు పద్మావతి.. మంజుల.. ప్రియదర్శినిలు ఉన్నారు. వీరిలో ప్రియదర్శిని భర్త సుధీర్ బాబు తెలుగులో హీరోగా నటిస్తున్నారు. మంజుల.. ఆమె భర్త కూడా అప్పుడప్పుడు సినిమాల్లో నటించటం తెలిసిందే.కొద్ది నెలల క్రితమే అనారోగ్యంతో ఉన్న కొడుకు రమేశ్ బాబు మరణించటం తెలిసిందే. ఆ విషాదంలో నుంచి ఇప్పటికి బయటకురాలేని వేళలో.. తాజాగా ఇందిరాదేవి మరణంతో మహేశ్ కుటుంబం తీవ్ర విషాదంతో మునిగిపోయింది. ఆమె మరణం పట్ల పలు రంగాలకు చెందిన ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

## 'ప్రభాస్ నన్ను ఎప్పుడూ దూరం పెట్టలేదు'



టాలీవుడ్ లో ప్రస్తుతం బిజీ క్యారక్టర్ ఆర్టిస్టుగా కొనసాగుతున్న వారిలో ప్రభాస్ శ్రీను ఒకరు. ఎక్కువగా కామెడీ విలన్ పాత్రల్లో తెలుగు ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నాడు. ఇండస్ట్రీలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కు అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా శ్రీను ని పేర్కొంటుంటారనే సంగతి తెలిసిందే. సినిమాల్లోకి రాకముందు ముందు నుంచీ శ్రీను కు ప్రభాస్ తో మంచి సాన్నిహిత్యం ఉంది. ఈ నేపథ్యంలో శ్రీను కాస్త 'ప్రభాస్ శ్రీను' గా మారిపోయాడు. డార్లింగ్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ గా అవతరించిన తరవాత కూడా వీరి మధ్య ఫ్రెండ్ షిప్ అలానే కొనసాగుతోంది.తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీను మాట్లాడుతూ.. ప్రభాస్ గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నాడు. ప్రభాస్ తో పరిచయం దగ్గర నుంచి.. డార్లింగ్ తనను దూరం పెట్టినట్టుగా ప్రచారం జరగడం వరకూ.. అన్ని విషయాలపై మాట్లాడారు.సత్యానంద్ ఫిలిం ఇనిస్టిట్యూట్ లో యాక్టింగ్ నేర్చుకునే రోజుల నుంచి ప్రభాస్ తనకు మంచి ఫ్రెండ్ అని.. అతను ఎప్పటికైనా పెద్ద స్టార్ అవుతాడని తాను అప్పుడే అనుకున్నానని ప్రభాస్ శ్రీను చెప్పాడు.ఇప్పుడు ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ అయినప్పటికీ తనతో అంతే చనువుతో ఉంటాడని నటుడు తెలిపారు. స్టార్ డమ్ ను బట్టి మారాలనే విషయం ఆయనకి తెలియదని.. అప్పుడు ఇప్పుడు అని కాదు.. ప్రభాస్ ఎప్పటికీ మారడని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభాస్ తనను దూరం పెట్టినట్టుగా వచ్చిన వార్తలపై స్పందిస్తూ.. అందులో ఏమాత్రం వాస్తవం లేదని శ్రీను అన్నారు. డార్లింగ్ తో గొడవపడి విడిపోవాలని ఎవరూ అనుకోరని.. ఇవన్నీ పనిలేని వాళ్ళు సృష్టించే ఒట్టి పుకార్లే అని స్పష్టం చేశారు.ఇక ప్రభాస్ విషయానికి వస్తే.. ప్రస్తుతం పలు పాన్ ఇండియా సినిమాల షూటింగులో బిజీగా ఉన్నాడు. ఓం రౌత్ దర్శకత్వంలో చేస్తున్న 'ఆది పురుష్' చిత్రంతో నేరుగా బాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తున్నాడు. రామాయణం ఆధారంగా తెరకెక్కిన ఈ మైథలాజికల్ డ్రామాలో రాముడిగా ప్రభాస్ కనిపించనున్నారు.అక్టోబర్ 2న ఈ మూవీ ఫస్ట్ లుక్ మరియు టీజర్ ను అయోధ్యలో ఆవిష్కరించనున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న 'ఆదిపురుష్' సినిమా ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కాబోతోంది.అలానే 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' వంటి భారీ యాక్షన్ మూవీలో ప్రభాస్ నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా.. వచ్చే ఏడాది సెప్టెంబర్ లో విడుదల కానుంది. దీంతో పాటుగా మారుతి డైరెక్షన్ లో డార్లింగ్ ఓ సినిమా చేస్తున్నాడు. 'మహానటి' ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'ప్రాజెక్ట్ %ఖ%' వంటి పాన్ ఇంటర్నేషనల్ సినిమాలో నటిస్తున్నారు ప్రభాస్. ఇది ఇండియాలోనే అత్యధిక బడ్జెట్ తో తెరకెక్కే సినిమా అవుతుంది. ఇదే క్రమంలో సందీప్ రెడ్డి వంగా తో 'స్పిరిట్' మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు.

## టాలీవుడ్ లో 7 సినిమాలతో చెలరేగిపోతున్న బ్యూటీ



అందం.. అభినయం ఉంటేనే సరిపోదు. సినిమా ఇండస్ట్రీలో పేరు ప్రఖ్యాతులు రావాలన్నా.. అభిమానుల అభిమానాన్ని సొంతం చేసుకోవాలన్నా.. సుడి చాలా అవసరం. అంతేకాదు.. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవటం మరింత అవసరం. ఇలాంటివన్నీ చాలా తక్కువ మంది హీరోయిన్లకు మాత్రమే సాధ్యమవుతాయి. తన మొదటి సినిమాతోనే అందరి చూపు తన మీద పడేలా చేసుకున్నా.. కమర్షియల్ హిట్ పడని భామ శ్రీలీలా. ఈ కన్నడ కస్తూరి ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారారు.పెళ్లి సందడి మూవీతో తెలుగు ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన ఆమె.. అందరిని ఆకర్షించటంలో మాత్రం సక్సెస్ అయ్యిందని చెప్పాలి. తాజాగా ఆమెకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి టాలీవుడ్ లో అందరి నోట్లో నానుతోంది. టాలీవుడ్ లో మరే క్రేజీ హీరోయిన్ కు లేని రీతిలో ప్రస్తుతం శ్రీలీల చేతిలో ఏడు సినిమాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఆమెను తెలుగు ఇండస్ట్రీకి పరిచయం చేసిన దర్శకేంద్రుడు రాఘవేంద్రుడి చలువతో ఆమెకు వరుస పెట్టి ఆఫర్లు వస్తున్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం రవితేజ నటించిన ధమాకా.. బాలయ్య.. మహేశ్.. శర్వానంద్.. నితిన్ సినిమాల్లోనూ ఆమె హీరోయిన్ గా నటిస్తుండటం విశేషం. అటు సీనియర్లతో పాటు ఇటు జూనియర్లు.. మరోవైపు అగ్రహీరోలతో జత కట్టిన ఈ బ్యూటీ క్రేజ్ మామూలుగా లేదంటున్నారు. ఆమె ఒప్పుకున్న ఏడు మూవీల్లో మొదట రిలీజ్ అయ్యేది రవితేజ తో నటిస్తున్న ధమాకా మూవీగా చెబుతున్నారు.

## అతనితో సినిమా చైతన్యకి కన్ఫ్యూజన్!



యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ఏడాది ఆరంభంలో బంగార్రాజుతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఫాదర్ నాగార్జునతో కలిసి అందుకున్న మరో సక్సెస్ ఇది. ఆ రకంగా ఏడాదిని గ్రాండ్ గానే లాంచ్ చేసాడు. కానీ అటుపై భారీ అంచనాల మధ్య రిలీజఅ యిన సోలో చిత్రం 'థాంక్యూ' మాత్రం వాటిని అందుకోవడంలో విఫలమైంది. విక్రమ్.కె. కుమార్ మ్యాజిక్ చైతన్య విషయంలో వర్కౌట్ కాలేదు.అటు పై బాలీవుడ్ డెబ్యూ మూవీ 'లాల్ సింగ్ చడ్డా' సైతం ఘోరమైన పరాజయాన్నే అందించింది. ఆ రకంగా హిందీలోనూ చైతన్య అంచనాలు తప్పాయి. ఈ సినిమా హిట్ అయితే బాలీవుడ్ లో కెరీర్ ని బిల్డ్ చేసుకోవాలని భావించాడు. కానీ పరాజయం అతన్ని మరోసారి వెనక్కి లాగిపెట్టింది. ఇలా ఎన్నో కారణాలు చైతన్య ని పరశురాంకి దూరం చేస్తున్నాయా? అంటే అవుననే కొత్త ప్రచారం తెరపైకి వస్తుంది.పరశురాం తో చైతన్య ఇప్పటికే సినిమా చేయాల్సి ఉంది. కానీ ఇంత వరకూ ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు. 'సర్కారు వారి పాట'కి ముందే అది ప్రారంభం కావాలి. కానీ అలా జరగలేదు. చైతన్య తమిళ దర్శకుడు వెంకట్ ప్రభను సీన్ లోకి తీసుకొచ్చి అతనితో సినిమా చేస్తున్నాడిప్పుడు. అలాగని పరశురాం ప్రాజెక్ట్ ఆగిపోయిందని కాదు. తాత్కాలికంగా అతన్ని పక్కనబెట్టినట్లు కనిపిస్తుంది.పైగా 'సర్కారు వారి పాట' ఫలితం విషయంలో మరి అంత సౌండింగ్ వినిపించలేదు. ఇవన్నీ పరశురాంని అశ్రద్ధ చేసేలా చేసాయని ఇప్పటికే కథనాలు వెలువడ్డాయి. కథలో కొన్ని రకాల మార్పులు కోరడం ఆయన చేయడం..చైతన్యన సంతృప్తి చెం దకపోవడం ఇలా కొన్ని కారణాలతో ఆ ప్రాజెక్ట్ డిలే అవుతూ వస్తుంది. వీటన్నింటి నడుమ చైతన్య ఒత్తిడికి గురై కన్ ఫ్యూజన్ లోనూ పడుతున్నాడని గుస గుస వినిపిస్తుంది.ప్రాజెక్ట్ డిలే అవుతుంది తప్ప ఏదో ఒకరోజు సినిమా సెట్స్ కి వెళ్లడం మాత్రం ఖాయం గానే కనిపిస్తుందని అభిమానుతు మాత్రం ధీమాగానే ఉన్నారు. వెంకట్ ప్రభు చిత్రం తర్వాత చై మొదలు పెట్టేది పరశురాం ప్రాజెక్ట్ అని అంటున్నారు.ఇక చైతన్య కెరీర్ మొదలుపెట్టినప్పటి నుంచి అదేదో బ్యాడ్ లక్ లా ఒక హిట్టు దక్కితే ఆ వెంటనే రెండు.. మూడు పరాజయాలు పలకరించడం పరిపాటిగానే మారింది. ఆకారణంగా చైతన్య మార్కెట్ ఒక పరిమితికి మించి పెరగడం లేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## పుష్ప స్టైల్.. ఆఖరికి అలాన్ వాకర్ కూడా..



స్టైలిష్ స్టార్ నుంచి ఐకాన్ స్టార్ గా అల్లు అర్జున్ ను మార్చేసిన పుష్ప సినిమా క్రియేట్ చేసిన బజ్ అంతా ఇంతా కాదు. ఈ సినిమాకు సంబంధించిన చాలా అంశాలు సోషల్ మీడియా ప్రపంచంలో ఒక సరికొత్త ట్రెండ్ సెట్ చేశాయి. దేశ విదేశాలు దాటి పుష్ప మ్యానరిజమ్స్ ఒక రేంజ్ లో వైరల్ అవుతున్నాయి. సెలబ్రిటీలు కూడా చాలావరకు తగ్గేదే లే స్టైల్ ఫాలో అవుతుండడం విశేషం. ఇక ఫాన్స్ అయితే ఏబరు పుష్ప స్టైల్ ను ఫాలో అయినా కూడా సోషల్ మీడియాలో హడావిడి కూడా చేస్తున్నారు.ఇక ప్రపంచంలో ఇటీవల కాలంలో అత్యధిక స్థాయిలో క్రేజ్ అందుకున్న ఫాడెడ్ ఫేమ్ నార్వేజియన్ %ఇజీ% 'అలాన్ వాకర్' కూడా పుష్ప స్టైల్ ను ఫాలో కావడం విశేషం. రీసెంట్ గా అతను అహ్మదాబాద్ లోని ఒక ఇక మ్యూజికల్ ఈవెంట్ లో పాల్గొన్నాడు. అక్కడ అతను నిర్వాహకులతో చాలా ఫ్రెండ్లీగా కొనసాగాడు. ఇక దేశవ్యాప్తంగా వైరల్ అయినటువంటి తగ్గేదే లే డైలాగ్ స్టైల్ ను యధావిధిగా చూపించడం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.విదేశాల్లోనే చాలామంది క్రికెటర్లు అలాగే కొంతమంది సినిమా సెలబ్రిటీలు టెక్నీషియన్స్ లు ఇదివరకే పుష్ప స్టైల్ ను ఫాలో అయ్యారు. ఇక ఇప్పుడు ఆఖరికి ప్రపంచంలో ప్రస్తుతం భారీ స్థాయిలో క్రేజ్ అందుకుంటున్న అలాన్ వాకర్ కూడా అల్లు అర్జున్ స్టైల్ ను ఇమిటెడ్ చేయడం వైరల్ గా మారింది. నేటిజన్స్ ఈ వీడియోపై పాజిటివ్ గా కామెంట్ చేస్తున్నారు.ఇక పుష్ప ఫస్ట్ భారీ స్థాయిలో సక్సెస్ కావడంతో సెకండ్ పార్ట్ అంతకుమించి అనేలా తెరపైకి తీసుకురావాలి అని దర్శకుడు సుకుమార్ పక్క ప్రణాళికతో సిద్ధమవుతున్నాడు. ఫస్ట్ పార్ట్ కంటే సెకండ్ పార్ట్ లో అల్లు అర్జున్ స్టైల్ కూడా కొంతగా మారుతుందట. బాడీ లాంగ్వేజ్ లో కూడా కాస్త తేడాలు ఉంటాయని తెలుస్తోంది. ముఖ్యంగా అతని ఫేస్ లో కూడా కొన్ని మార్పులు తెస్తున్నట్లు సమాచారం. అలాగే సరికొత్త డైలాగ్స్ కూడా ఇంతకంటే హై లెవెల్ లోనే బజ్ క్రియేట్ చేయాలి అని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరి సెకండ్ పార్ట్ ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## ఇండియాలో టాప్ రెమ్యునరేషన్ నాదే: వివి.వినాయక్



మాస్ డైరెక్టర్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న వివి వినాయక్ సినిమాలు అంటే ఒకప్పుడు బాక్స్ ఆఫీస్ వద్ద చాలా సందడిగా కనిపించేవి. స్టార్ హీరోల ఇమేజ్ కు తగ్గట్టుగా ఆయన ఇచ్చే మాస్ ఎలివేషన్స్ మామూలుగా వర్కౌట్ కాలేదు.అప్పట్లో సుమోలతో ఒక ట్రెండ్ సెట్ చేసిన వినాయక్ హీరోల రేంజ్ ను మరో లెవెల్ కి తీసుకు వెళ్ళాడు. ముఖ్యంగా జూనియర్ ఎన్టీఆర్ తో ఆది నితిన్ తో దిల్ ఇలా వరుసగా సక్సెస్ అందుకొని మూడవ సినిమాకి బాలయ్య బాబుతో చెన్నకేశవరెడ్డి అనే సినిమా తీశాడు.కానీ ఆ సినిమా అంతగా సక్సెస్ కాలేదు. కానీ ఇటీవల మళ్ళీ విడుదల చేసినప్పటికీ భారీ స్థాయిలో రెస్పాన్స్ అందుకోవడం విశేషం. ఇక ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో వినాయక్ తనకు అప్పట్లో వచ్చిన పారితోషికం గురించి వివరణ ఇచ్చిన విధానం హాట్ టాపిక్ గా మారింది. అప్పట్లో మూడవ సినిమాతోనే సక్సెస్ అందుకున్న తర్వాత అత్యధికంగా కోటి రూపాయల రెమ్యునరేషన్ అందుకున్న తెలుగు దర్శకుడిగా క్రేజ్ అందుకున్నాడట.అంతేకాకుండా అప్పట్లో అంతకంటే ఎక్కువ స్థాయిలో తనకు టాప్ రెమ్యునరేషన్ ఇచ్చారు అని ఒక విధంగా చెప్పాలి అంటే ఇండియాలోనే ఏ దర్శకుడికి ఇవ్వనంత టాప్ రెమ్యునరేషన్ తనకు వచ్చింది అని కూడా వినాయక్ తెలిపారు. మాస్ సినిమాలకు అప్పట్లో ఉన్న హైప్ అలాంటిది అని చెప్పవచ్చు. అందుకే ఈ దర్శకుడికి ఆ స్థాయిలో ఇవ్వడానికి నిర్మాతలు సిద్ధమయ్యారు.ఠాగూర్ సినిమా తర్వాత కూడా కృష్ణ బన్నీ అదుర్స్ నాయక్ ఇలా మరికొన్ని సినిమాలతో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాడు. కానీ వినాయక్ అదుర్స్ సినిమా తర్వాత మళ్లీ అలాంటి సక్సెస్ అయితే రాలేదు. అక్కినేని అఖిల్ తో చేసిన అఖిల్ సినిమా డిజాస్టర్ కావడంతో అప్పటినుంచి గుడ్ వినాయక్ బ్రాండ్ పడిపోయింది.ఇక తర్వాత మెగాస్టార్ మళ్ళీ అతని నమ్మి ఖైదీ నెంబర్ 150 చేసే అవకాశం ఇచ్చాడు. ఆ సినిమా కమర్షియల్ గా పరవాలేదు అనిపించింది కానీ ఆ తర్వాత సాయి ధరంతేజ్ తో చేసిన ఇంటిలిజెంట్ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఇక ప్రస్తుతం బెల్లంకొండ హీరోతో చత్రపతి రీమేక్ చేస్తున్నాడు. ఈ సినిమా సక్సెస్ అయితేనే వినాయక్ మళ్ళీ నిలదొక్కుకునే అవకాశం ఉంటుంది.


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపోందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.
5. డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం, క్రిస్టియన్, ఎస్సీ, ఎస్టీ, బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం : కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతా కులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలలో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా... వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించు కునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989